# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 410 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శనివారం.12.07.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# బీసీ రిజర్వేషన్ల బిల్లుకు గ్రీన్ సిగ్నల్

**త్వరలో అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు రెండు ప్రైవేటు యూనివర్సిటీలకు ఆమోదం**

**రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు**

**స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు గురువారం కేబినెట్ ఆమోదం తెలిపింది.**

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 11

బీసీల రిజర్వేషన్ల ను ఖరారు చేసేందుకు గ్రామ పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీలకు మండలం యూనిట్ గా, ఎంపీపీ, జడ్పీటీసీలకు జిల్లా యూనిట్ గా, జడ్పీ ఛైర్మన్లకు రాష్ట్రం యూనిట్ గా పరిగణిస్తారు. బీసీ రిజర్వేషన్ల పెంపునకు అనుగుణంగా రాష్ట్రంలో అమల్లో ఉన్న పంచాయతీరాజ్ చట్టం–2018 సవరణలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. త్వరలోనే ఈ చట్టంలో చేయాల్సిన సవరణలకు అవసరమైన చర్యలు చేపడుతుంది. రాష్ట్రంలో కొత్తగా రెండు ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటుకు కేబినేట్ ఆమోదం తెలిపింది. ఎయిమిటీ (ఏఎంఐటీవై) యూనివర్సిటీ, సెయింట్ మేరీ రిహాబిలిటేషన్ యూనివర్సిటీ లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎయిమిటీ యూనివర్సిటీలో మన తెలంగాణ విద్యార్థులకు, అంటే మన స్థానిక విద్యార్థులకు 50 శాతం అడ్మిషన్లకు అవకాశం కల్పించాలనే నిబంధనను ప్రభుత్వం విధించింది. సంగారెడ్డి జిల్లాలో ఇటీవల రెండు కొత్త మున్సిపాలిటీలు ఏర్పడ్డాయి. కొత్తగా ఏర్పడ్డ జిన్నారం, ఇంద్రేశం మున్సిపాలిటీల పరిధిలో చేర్చే 18 గ్రామ పంచాయతీలను డీ లిస్టింగ్ చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో అధునాతనంగా గోశాలల ఏర్పాటు, నిర్వహణపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ముగ్గురు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. వచ్చే కేబినేట్ సమావేశంలోపు కమిటీ తమ నివేదికను అందించాలని గడువు నిర్ణయించింది. ఇప్పటికే ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పశు సంవర్ధక శాఖ రూపొందించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ను, కొత్తగా నిర్మించే గోశాల డిజైన్లను మంత్రివర్గ భేటీలో ప్రదర్శించారు. రాష్ట్రంలో 306 గోశాలలున్నాయి. హైదరాబాద్లో ఎన్కేపల్లి, వెటర్నరీ యూనివర్సిటీ, వేములవాడ, యాదగిరిగుట్టలో అత్యాధునికంగా గోశాలలు నిర్మించాలని నిర్ణయించారు. వీటితో పాటు రాష్ట్రంలో ఉన్న గోశాలల రిజిస్ట్రేషన్లు, వాటి నిర్వహణపై సమగ్ర విధాన పత్రం రూపొందించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈసారి రాష్ట్ర మంత్రివర్గం కేబినేట్ భేటీలకు సంబంధించి కొత్త సంప్రదాయాన్ని ప్రారంభించింది. ఇప్పటివరకు జరిగిన కేబినెట్ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు, అమలుపై సమీక్ష జరిపింది. 2023 డిసెంబర్ 7వ తేదీ నుంచి ఇప్పటి వరకు 18 కేబినెట్ సమావేశాలు జరిగాయి. ఈరోజు 19వ సమావేశం జిరగింది. గతంలో జరిగిన సమావేశాల్లో మొత్తం 327 అంశాలను చర్చించింది. వీటిలో 321 అంశాలను కేబినేట్ ఆమోదించింది. వీటి అమలు పురోగతిని శాఖలవారీగా అధికారులతో మంత్రివర్గం చర్చించింది. ఈ ఏడాదిన్నర వ్యవధిలో రాష్ట్ర ప్రభుత్వం 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసింది.



వీటితో పాటు మరో 17084 ఉద్యోగాల నియామక ప్రక్రియ వివిధ దశల్లో ఉంది. కొత్తగా 22033 ఉద్యోగాలకు త్వరలో నోటిఫికేషన్లు ఇవ్వాలని మంత్రివర్గం చర్చించింది. వివిధ విభాగాల్లో పని చేస్తున్న ప్రతీ ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల పనితీరును సమీక్షించేందుకు వీలుగా వారి ఆధార్, పూర్తి వివరాలు సేకరించాలని ఆర్థిక శాఖను మంత్రివర్గం ఆదేశించింది. ప్రభుత్వ ఉద్యోగుల హాజరుతో పాటు విధినిర్వహణలో జవాబుదారీతనం పెంచేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఉద్యోగులకు సంబంధించి నియమించిన అధికారుల కమిటీ కి ఈ బాధ్యత అప్పగించాలని నిర్ణయించారు. రెండు నెలల్లో పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని ఆదేశించింది.

## టీటీడీ దేవస్థానంలో 1000 మందికి పైగా ఇతర మతస్తులు ఉన్నారు.. వాళ్లను ఉద్యోగాల నుండి తొలగించాలి



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 11

అన్ని మతాలు ఉండడానికి ఇది సత్రం కాదు వారికి స్వామి వారి మీద విశ్వాసం, నమ్మకం లేదు.. హిందూ సనాతన ధర్మం మీద ఆలోచన లేదు అలాంటి వాళ్లకు టీటీడీలో ఉద్యోగం ఎందుకు ఇచ్చారు. వాళ్ళు ఇంకా ఎందుకు ఉద్యాగాల్లో కొనసాగుతున్నారు – కేంద్ర మంత్రి బండి సంజయ్

## గ్రామ పంచాయతీ స్థలాలు ప్రైవేటు సంస్థకు కట్టబెట్టనున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం?

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 11

కార్బన్ హక్కుల పేరిట పంచాయతీ స్థలాలను ఐఓఆర్ఏ అనే సంస్థకు 30 ఏళ్ల పాటు రాసిచ్చే కుట్ర? తెలంగాణలోని గ్రామ పంచాయతీకి సంబంధించిన భూములను 30 ఏళ్ల పాటు ఒక ప్రైవేటు సంస్థకు అప్పగించే కుట్ర చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం. ఈ నేపథ్యంలో హరిత సౌభాగ్య అనే కార్యక్రమంలో పాల్గొనేందుకు ఐఓఆర్ఏ ఎకొలాజికల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థకు అనుమతి ఇవ్వనున్న ప్రభుత్వం. పంచాయతీల పరిధిలోని స్థలాల్లో హరిత వనాలు అభివృద్ధి చేసేందుకు 30 ఏళ్లు ప్రైవేటు కంపెనీకి కాంట్రాక్టు ఇచ్చే విధంగా అన్ని గ్రామ పంచాయతీలు తీర్మానం చేసి పంపాలని ఆదేశాలు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం. పాలకమండళ్లు అధికారంలో లేని సమయంలో, అధికారులతో ఈ కుట్రకు తెరలేపడం ఏంటని ఆందోళన వ్యక్తం చేస్తున్న పంచాయతీ సభ్యులు. 30 ఏళ్ల పాటు ఒక ప్రైవేటు కంపెనీకి పంచాయతీ స్థలం కేటాయించడం దుర్మార్గమని, అలా చేస్తే పంచాయతీ భూములపై అధికారం కోల్పోతామని వాపోతున్న పంచాయతీ కార్యదర్శకులు.. ఒప్పంద పత్రాలు ప్రైవేటు కంపెనీ రూపొందించడం ఈ కుట్రలో ముఖ్యమైన అంశమని, ఒప్పంద పత్రాలు తమకు నచ్చిన విధంగా రూపొందించుకుంటారని ఆవేదనా వ్యక్తం చేస్తున్న పంచాయతీ సభ్యులు.. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి తమను ఎవరూ బలవంత పెట్టలేదని, స్వచ్ఛందంగానే సంతకం చేస్తున్నామని సంతకం



చేసే విధంగా ఒప్పంద పత్రాలను రూపొందించిన ప్రైవేటు కంపెనీ. పంచాయతీ స్థలాలు ఎక్కడ ఉన్నాయి, ఎంత విస్తీర్ణంలో ఉన్నాయి, వాటి సర్వే నంబర్లు ఏంటి, ఇలాంటి వివరాలన్నీ స్వచ్ఛందంగా తెలియజేశామని పంచాయతీ సభ్యులు సంతకం చేసే విధంగా ఒప్పంద పత్రాలు రూపొందించారని సమాచారం.. గ్రామ సభలో చర్చించేందుకు తగినంత సమయం ఇచ్చారని, ముందస్తు సమ్మతిని కూడా స్వచ్ఛందంగానే ఇస్తున్నామని గ్రామ సభలో పాల్గొన్న వారు సంతకం చేసే విధంగా పకడ్బందీగా ఒప్పంద పత్రాలు రూపొందించిన ప్రైవేటు కంపెనీ. ఈ ప్రక్రియ పూర్తవుతే గ్రామ పంచాయతీ స్థలాలపై 30 ఏళ్ల పాటు అధికారం కోల్పోతామని ఆందోళన చెందుతున్న పంచాయతీ సభ్యులు.






## హైదరాబాద్ కు విచ్చేసిన సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయ్



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 11

రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో స్వాగతం పలికిన డిజిపి జితేందర్, ఐపీఎస్

## మహిళా స్వయం సహాయక సంఘాలకు పండగ

**రూ. 344 కోట్ల వడ్డీ లేని రుణాలు విడుదల**

**సర్ఫ్ కి నిధులు విడుదల చేసిన ఆర్థిక శాఖ**

**ఇందులో రూ. 300 కోట్లు గ్రామీణ మహిళ సంఘాలకు, రూ. 44 కోట్లు పట్టణ మహిళా సంఘాలకు**



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 11

రేపటి నుంచి ఈ నెల 18 వరకు మహిళా సంఘాల ఖాతాల్లో వడ్డీలు జమ అన్ని నియోజకవర్గాల్లో చెక్కులు పంపిణీ చేయనున్న మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రమాద బీమా, లోన్ బీమా చెక్కులు సైతం పంపిణీ చేయనున్న ప్రజాప్రతినిధులు బి ఆర్ ఎస్ హయంలో నిలిచిన వడ్డీలేని రుణాలు రూ. 3000 కోట్లకు పైగా బకాయిలు పెట్టిన బి ఆర్ ఎస్ సర్కార్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే సకాలంలో వడ్డీలేని రుణాల చెల్లింపు దీంతో మహిళా సంఘాల ఆర్థిక కార్యకలాపాల్లో అనూహ్య వృద్ధి మంత్రి సీతక్క చొరవతో మహిళా సాధికారతకు ఊతం

## పేదవారి కళను నెరవేర్చడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం.

**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**





ములుగు నివాస్ న్యూస్ జూలై 11

పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క. అన్నారు.

శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా, నిర్మాణం పనులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. పేదవారి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన నిరుపేదల అందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్, ఎంపిడిఓ రామకృష్ణ, ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటి సభ్యులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం నుంచి ప్రతి పైసా రాబట్టాలి

అమరావతి: కేంద్రం నుంచి వివిధ పథకాలకు రావాల్సిన నిధుల్లో ప్రతిపైసాను రాబట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఆదాయ వనరులశాఖల పనితీరుపై శుక్రవారం ఆయన సమీక్షించారు. ఆదాయంపై లీకేజిలను నివారించి లని, అన్ని శాఖలు సొంత ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రయత్నించాలని సూచించారు. వాణిజ్య పన్నులశాఖ, అటవీ, అబ్కారీ, గనులు, రిజిస్ట్రేషన్లు, మున్సిపల్, పంచాయితీరాజ్ శాఖల్లో రావాల్సిన, వచ్చిన ఆదాయ వివరాలను అడిగి తెల సుకున్నారు. కేంద్రం నుంచి ఏ పథకానికి ఎంత రావాల్సి ఉంది, ఇప్పటివరకు ఎంతవచ్చింది అన్నది విశ్లేషించుకోవాలని , రావాల్సిన నిధులపై ఎప్పటికప్పుడు కేంద్రంతో సంప్రదింపులు చేయాలని ఆదేశించారు. మొత్తం కేటాయింపులు పూర్తిగ %–% వచ్చేలా చూడాలన్నారు. సంక్షేమం, అభివృద్ధికి కావాల్సిన ఆదాయాన్ని సమకూర్చేందుకు అన్ని శాఖలు రెవెన్యూను పె ంచాలని స్పష్టం చేశారు. 2019–24 మధ్య కాలంలో నిలిచిపోయిన ఉపాధిహామీ పనులను తిరిగి పునరుద్ధరించాలని, దీనివిలువ 180 కోట్ల రూ పాయల వరకు ఉంటుందని చంద్రబాబు చెప్పారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి. లక్ష్మీదేవిపల్లి ఎంఇఓ కృష్ణయ్య

**లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ**



**నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి**

లక్ష్మీదేవి పల్లి మండలం శ్రీనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం నాడు మొక్కలు నాటి,గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి కృష్ణయ్య మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రెండు మొక్కల నాటి వాటిని సంరక్షించాలని,పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని అభినందించారు. రానున్న రోజుల్లో ఇదేవిధంగా సేవా కార్యక్రమాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం తిరుపతమ్మ,లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం కోశాధికారి శ్రీశైలం జయ కుమార్,సీనియర్ లయన్ మెంబర్ కూర శ్రీధర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సర్వే నంబరు 63 లో గల ప్రభుత్వ భూమిని, అసైన్డ్ ల్యాండ్ ను కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డితో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి పరిశీలించారు....



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై, 11 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

మేడిపల్లి మండలంలోని బోడుప్పల్ గ్రామంలోని సర్వే నంబరు 63 లో గల ప్రభుత్వ భూమిని, అసైన్డ్ ల్యాండ్ ను కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డితో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ సర్వే నంబరు 63 లో గల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని మేడిపల్లి ఎంఆర్ఓ హసీనను ఆదేశించారు. అదే సర్వే నంబరులో గల అసైన్డ్ ల్యాండ్ ను కూడా అదనపు కలెక్టరు తనిఖీ చేసారు.....

## మక్తల్. లో అంబులెన్స్. తనిఖీ చేసిన. స్టేట్ స్టోర్ ఆఫీసర్.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ పట్టణంలో శుక్రవారం ఆకస్మికంగా ప్రభుత్వ అంబులెన్స్లను 108, 1962. స్టేట్ స్టోర్ ఆఫీసర్ సత్యనారాయణ తనిఖీ చేశారు. రికార్డులు, పరికరాలు, మందులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అంబులెన్స్లో అన్ని రకాల పరికరాలను, అత్యవసర మందులను అందుబాటులో పెట్టుకోవాలని చెప్పారు. అంబులెన్స్కు ఫోన్ వచ్చిన వెంటనే స్పందించి, బాధితులకు వైద్యం అందిస్తూ ఆసుపత్రికి చేర్చాలన్నారు. సిబ్బంది పాల్గొన్నారు.

## కల్తీ కల్లు ఘటనలో బాలానగర్ ఎక్సైజ్ సీఐ సస్పెండ్.




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 11**

బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన కల్తీ కల్లు ఘటనకు బాధ్యుడిగా, ఎక్సైజ్ సీఐ వేణు కుమార్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ఎక్సైజ్ శాఖ...

## షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్ తెగలు పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చెందడానికి ఈరోజు హనుమకొండ జిల్లా కన్వెన్షన్ హాల్లో అవగాహన సదస్సును ఎన్జీవో తాజ్ ఖాన్ ఆధ్వర్యంలో కేంద్ర ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ చందర్ ఆదేశాలతో ఈరోజు నిర్వహించడం జరిగినది..




**హనుమకొండ జిల్లా జులై, 11 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్ తెగలు పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చెందడానికి ఈరోజు హనుమకొండ జిల్లా కళ్యాణి కన్వెన్షన్ హాల్లో అవగాహన సదస్సును ఎన్జీవో తాజ్ ఖాన్ ఆధ్వర్యంలో కేంద్ర ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామ చందర్ ఆదేశాలతో ఈరోజు నిర్వహించడం జరిగినది.. ఈ కార్యక్రమానికి వరంగల్ హనుమకొండ బ్యాంక్ ఎల్డీఎంలు(లీడ్ బ్యాంకు) శ్రీ యమ్ శ్రీనివాస్, శ్రీ హవేలి రాజుమరియు శ్రీ యమ్ యస్ ఆర్ కె మూర్తి డీజీఎం సిజీటీ ఎంఎస్ఇ, జీయమ్, డిఅయిసి రమేష్ వరంగల్ మరియు బి నవీన్ కుమార్, హనుమకొండ గార్లతో అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగినది.. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీలు బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ఏ విధంగా ముందుకు వెళ్లాలో తెలియజేసినారు.. ఎస్సీ ఎస్టీలు వారు పెట్టుకున్న ప్రాజెక్టుపై పూర్తి అవగాహన ఉండి ఆ రిపోర్టును బ్యాంకు వారికి అందజేసిన తర్వాత ఎటువంటి గ్యారెంటీ లేకుండా కోటి రూపాయల నుండి 10 కోట్ల వరకు ప్రాజెక్ట్ రిపోర్ట్ ని బట్టి ఇవ్వడానికి బ్యాంకర్లు ముందుకు రావాలని తెలిపినారు.. దీనికి సంబంధించిన గ్యారంటీని సిజి టిఎంఎస్ఈ ఇస్తుందని తెలిపినారు.. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న జాతీయ బ్యాంకుల అధికారులు హాజరైనారు... ఇంకా ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ ఉపాధ్యక్షులు చిన్న పల్లి కొమురయ్య, జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రడపాక పరంజ్యోతి, రాష్ట్ర కార్యదర్శి ఎర్ర చంద్రమౌళి, కార్పొరేటర్ రవి నాయక్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత మల్లేష్ ,అధ్యక్షులు సూరారపు నిరంజన్ , జిల్లా నాయకులు కిన్నెర రంజిత్ ,దక్క ప్రభాకర్ ,రాష్ట్ర ఎస్సీ సెల్ కాంగ్రెస్ నాయకులు ఆరూరి సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా నాయకురాలు ఎలుక సుగుణ, ధర్మసాగర్ మండల పారిశ్రామిత్త కొట్టే పద్మారావు , షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల పారిశ్రామికవేత్తలు కావలసినవారు దాదాపుగా రెండు వందల మందికి పైగా హాజరైనారు.....

## ఉపాధ్యాయుల సంక్షేమమే తపస్.లక్ష్యం




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.. నిరంతరం ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ఉపాధ్యాయుల సంక్షేమ లక్ష్యంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం పనిచేస్తుందని తపస్ జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మక్తల్ మండలంలోని బాలురఉన్నత పాఠశాల,బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జక్లేరు ఉన్నత,ప్రాథమిక పాఠశాల, గుడిగండ్ల ఉన్నత , ప్రాథమిక పాఠశాలల్లో సభ్యత్వ అభియాన్ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించి ప్రభుత్వం ఇచ్చిన తమ హామీ నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరయ్య, చంద్రకళ, జాకీర్ హుస్సేన్, గురుపాదయ్య తపస్ జిల్లా నాయకులు నాగార్జున్, మండల అధ్యక్షులు రవీందర్, మండల అధ్యక్షులు నర్సిరెడ్డి,తపస్ మండల సహా కార్యదర్శులు రామాంజనేయులు, రాజంజనే యులు,నరసింహ, ఆంజనేయులు, ప్రహళ్ళద్, వెంకట్ రాములు,సిద్దేశ్వర్,ప్రవీణ్,చంద్రశేఖర్ రెడ్డి,శంకర్,రియాజ్ ,అంజన్న,లలిత,అశ్విని,పుష్పలత, రాజేశ్వరి,సంధ్య, దేవేందర్,గోపాల చారీ ,జైపాల్ రెడ్డి,మహేష్,కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆ ఫాస్టాగ్‌లు ఇక బ్లాక్‌లిస్ట్‌లోకి..! ఎన్ హెచ్ ఎల్ ఐ కీలక నిర్ణయం




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 11**

టోల్‌గేట్ల వద్ద సులభతర ప్రయాణం కోసం కొత్త టోల్‌పాస్ విధానాలను తీసుకొస్తోన్న కేంద్రం తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. 'లూజ్ ఫాస్టాగ్'ల విషయంలో కఠిన చర్యలకు ఉపక్రమించింది. అలాంటి ఫాస్టాగ్ యూజర్లను ఇకపై బ్లాక్‌లిస్ట్‌లోకి చేర్చనుంది.??

## అకాడెమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో ఇన్వెస్టిచర్ వేడుకలు



**అమీన్పూర్: జూలై 11 (నివాస న్యూస్ ప్రతినిధి)**

అకాడెమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో, 11 జూలై శుక్రవారం నాడు జరిగిన ఇన్వెస్టిచర్ వేడుక 2025–26 విద్యార్థుల నాయకత్వం, శ్రేష్ఠత యొక్క కొత్త శకానికి నాంది పలికింది. గౌరవనీయ డైరెక్టర్లు శ్రీ సిహెచ్. శ్రీనివాసరావు , శ్రీమతి ఆర్. శిరీష రెడ్డి, పాఠశాల యువ నాయకులకు బాధ్యతలను అప్పగించి, వారు సంస్థకు మరిన్ని కీర్తి ప్రతిష్టలు తెస్తారని విశ్వసిస్తున్నామని తెలిపారు. ప్రిన్సిపాల్ శ్రీమతి డి. పరిమళ, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి ఎ. లక్ష్మీ నీలిమ, వేడుకను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు. క్రీడా విభాగం వారి కృషి అజరామరం గా నిలిచింది.ల విద్యార్థులు ఉత్సాహంగా, అంకితభావంతో వారి కొత్త పాత్రలను చేపట్టారు. గౌరవనీయ తల్లిదండ్రుల హాజరు తో ఈ వేడుక మరింత ప్రత్యేకంగా మారింది, వారు విద్యార్థులలో నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడంలో పాఠశాల ప్రయత్నాలకు హృదయపూర్వక ప్రశంసలు వ్యక్తం చేశారు. విద్యార్థి మండలికి 2025–26 అభినందనలు తెలిపారు.

## కమ్యూనిటీ హాల్ ను తక్షణమే నిర్మించాలని వినతి: మాజీ కౌన్సిలర్ వై.శ్రీనివాసరెడ్డి

**కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అన్ని విధాల సహకరిస్తాం: మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత**

**నివాస్ న్యూస్ కొత్తగూడెం**



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పాత 23 వ వార్డు.. ప్రస్తుత 55 వ డివిజన్.. కూలీ లైన్ లో ఉన్న కమ్యూనిటీ హాల్ ను తక్షణమే నిర్మించాలని కోరుతూ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్..సుజాత మేడం గారిని ఆహ్వానించి వారికి సమస్యను వివరించడం జరిగింది.వార్డులో డ్వాక్రా సంఘాల సమావేశాలకు సమాఖ్య మీటింగులకు చిన్న చిన్న ఫంక్షన్లకు,ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా 40 లక్షలతో మంజూరైన కమ్యూనిటీ హాలు శంకుస్థాపన చేసి సంవత్సరం గడుస్తున్న పనులు ప్రారంభం కాలేదని దారి సరిగా లేదని ట్రాక్టర్లు,వాహనాలు,జెసిబిలు, లోపలికి వెళ్ళటానికి పనులు చేయడానికి ఇబ్బందిగా ఉందని కాంట్రాక్టర్ వివరించడం జరిగింది.దీనికి ప్రత్యామ్నాయంగా కమ్యూనిటీ హాల్ కు పక్కనే ఉన్న కాలువ పైస్లాబ్ నిర్మాణం చేసి దారి పెద్దగా ఏర్పాటు చేసి కమ్యూనిటీ హాల్ నిర్మిస్తే బాగుంటుందని కమిషనర్ కు మాజీ కౌన్సిలర్ వై.శ్రీనివాసరెడ్డి వివరించగా.. ఇందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అన్ని విధాల సహకరిస్తామని, త్వరగా నిర్మాణం పూర్తి చేపిస్తామని హామీ ఇచ్చారు. కమిషనర్ గారితో పాటుగా మున్సిపల్ డి.ఈ ,ఏఈలు, వర్క్ ఇన్స్పెక్టర్లు వార్డు పెద్దలు మహిళా సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మాయిగూడ మున్సిపాలిటీలో అక్రమ కట్టడాలపై ఆగని ఆగ్రహం: అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల మండిపాటు






మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై,11నివాస్ న్యూస్ ప్రతినిధి:- దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని చిర్యాల, కీసర, యాద్గార్‌పల్లి గ్రామాల్లో అక్రమ కట్టడాలకు అడ్డుకట్ట పడటం లేదు. ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా నిర్మాణాలు జరుగుతున్నా, మున్సిపల్ అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాలపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారుల నుంచి ఎటువంటి స్పందనా లేకపోవడం దారుణమని వాపోతున్నారు. మున్సిపల్ ఖజానాకు భారీగా గండిపడుతున్నప్పటికీ, స్థానిక మున్సిపల్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఎంతమంది అధికారులు మారినా ఈ అక్రమ కట్టడాలు మాత్రం ఆగడం లేదని, కనీసం కొత్తగా వచ్చిన అధికారులైనా చర్యలు తీసుకుంటారని ఆశించిన ప్రతిసారీ నిరాశే ఎదురవుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల్లో వేతనాలు తీసుకుంటూ, అది చాలదన్నట్లు లంచాలు తీసుకుంటూ ఇలాంటి అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్న అధికారులపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని, వారిపై తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు....

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 100 రోజుల ప్రణాళిక క్రమంలో 40వ రోజు జీనియ హాస్పిటల్ ఈ.సి.ఐ.ఎల్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది....





మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాజులై,11 నివాస్ న్యూస్ ప్రతినిధి:- నాగారం పురపాలకసంఘ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 100 రోజుల ప్రణాళికలో 40వ రోజు ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహణ నాగారం పురపాలకసంఘ పరిధిలోని గోదుమకుంట వార్డు ఆఫీస్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 100 రోజుల ప్రణాళిక క్రమంలో 40వ రోజు జీనియ హాస్పిటల్ ఈ.సి.ఐ.ఎల్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ హెల్త్ క్యాంప్‌లో నాగారం పురపాలకసంఘ సానిటేషన్ సిబ్బంది సహా 100 మందికి పైగా గ్రామస్తులు చురుకుగా పాల్గొన్నారు. ఆరోగ్య శిబిరంలో కంటి పరిక్ష, దంత పరిక్ష, ఇసిజి, షుగర్, బ్లడ్ ప్రెజర్ తదితర పరిక్షలను అనుభవజ్ఞులైన వైద్యులు నిర్వహించారు. అంతేకాక, అవసరమైన మందుల పంపిణీ కూడా జరగడంతో స్థానికులకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో ఈ కార్యక్రమం కీలకంగా నిలిచింది. నాగారం పురపాలకసంఘ పరిధిలోని అన్ని వార్డుల వార్డు ఆఫీసర్లు మరియు బిల్ కలెక్టర్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 100 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతిరోజూ వివిధ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల్లో నిత్యం పాల్గొంటూ, కొత్తగా గుర్తించిన పనులను వివరించి నివేదికలు సమర్పిస్తున్నారు. ఈ చర్య ద్వారా వార్డు స్థాయిలో అభివృద్ధి పనులు సమర్థవంతంగా ప్రణాళికాబద్ధంగా కొనసాగుతున్నాయి ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి, వార్డు ఆఫీసర్ ధర్మా రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఏ. బాబు, అన్ని వార్డుల వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మరియు జీనియ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.....

## శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణ పనులు వేగంగా చేయాలి

గుంటూరు :**నివాస్ న్యూస్ ప్రతినిధి** నగరంలో నిర్మిస్తున్న శంకర్‌విలాస్ నూతన బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలా సంబంధించిన శాఖలు సమన్వయం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. నిర్మాణ పనులపై ఆర్అండ్‌బి, జిఎంసి, పోలీస్, విద్యుత్తు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో కలెక్టర్ తన కార్యాలయంలో కమిషనర్ పి.శ్రీనివాసులుతో కలిసి శుక్రవారం సమీక్షించారు. ట్రాఫిక్ మళ్లింపు కోసం గుర్తించిన ప్రత్యామ్నాయ రహదారులు అభివృద్ధి, మరమ్మతు పనులు, ఆక్రమణల తొలగింపు పూర్తిస్థాయిలో చేపట్టాలన్నారు.

# భద్రాచలం - మణుగూరు - ఏటూరు నాగారం - నూగూర్ వెంకటాపురం మార్గంలో ...!

**ప్రభుత్వ రోడ్డు రవాణా పునరుద్ధరణకు న్యాయ పోరాటం ప్రారంభం..!**

**రవాణా అనుసంధానాలే అభివృద్ధికి నెదురుగా నిలిచే మార్గాలు..!**

**పిట్టా శ్రీనివాసరెడ్డి - సుప్రీం కోర్టు న్యాయవాది**







**భద్రాచలం, జూలై 11 (నివాస్ న్యూస్ ప్రతినిధి):**

భద్రాచలం నుండి మణుగూరు, ఏటూరు నాగారం మీదుగా నూగూర్ వెంకటాపురం వరకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ ఆర్టీసీ) బస్సు సర్వీసులను తిరిగి ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వానికి, రవాణా శాఖ అధికారులకు వినతి చేస్తున్నట్టు భారతీయ జనతా పార్టీ లీగల్ సెల్ జాతీయ నాయకుడు, సుప్రీం కోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ మేరకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ములుగు ఎమ్మెల్యే సీతక్క, ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ గారికి మొబైల్ సందేశం (వాట్సాప్) ద్వారా వినతి పత్రాలు పంపినట్లు ఆయన వెల్లడించారు.

ఇసుక మాఫియాలతో ధ్వంసమైన రాళ్ల వాగు వంతెన – నిలిచిన ప్రజా రవాణా

ఇసుక మాఫియాలకు చెందిన వేలాది లారీలు అధిక బరువు తీసుకుని వేగంగా ప్రయాణించడంతో రాళ్ల వాగు వంతెన పూర్తిగా కుంగిపోయిందని, దాని వల్ల భద్రాచలం నుండి చర్ల మీదుగా వెళ్ళే మార్గంలో ప్రజా రవాణా పూర్తిగా నిలిచిపోయిందని శ్రీనివాసరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

నాలుగు నెలలకుపైగా ఈ మార్గంలో ప్రభుత్వ బస్సులు నడవడం లేదని, అయినప్పటికీ ప్రజా ప్రతినిధులెవ్వరూ స్పందించకపోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు.

ప్రజల అవసరాల కంటే మాఫియాల లాభాలే ముఖ్యం అనే దిశగా ప్రభుత్వ నడత..!

వెనుకబడిన ప్రాంతాల్లో ప్రజల అవసరాలను గుర్తించకుండా, మాఫియాల లాభాలను కాపాడేందుకు "సిండికేట్ బృందం" అనే బంధుప్రభుత్వ వర్గాలు పనిచేస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు.ప్రజల సంక్షేమానికి పనికిరాని వారు, ఎన్నికల సమయంలో ప్రజలకు హామీలు ఇచ్చి, గెలిచిన తర్వాత సొంత లాభాల కోసం పరితపిస్తున్నారని అన్నారు.

రాష్ట్ర బస్సు సేవలు – ప్రజల హక్కు, ప్రభుత్వ కర్తవ్యము..!

భద్రాచలం– మణుగూరు – ఏటూరు నాగారం – నూగూర్ వెంకటాపురం మార్గంలో మళ్లీ బస్సులు నడిపేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామీణ, గిరిజన ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కోసం ఈ బస్సు మార్గం ఎంతో కీలకమని గుర్తు చేశారు.

హైకోర్టుకు వినతి – ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం దాఖలుకు సిద్ధం..!

ఈ మేరకు తెలంగాణ హైకోర్టు గౌరవ ప్రధాన న్యాయమూర్తి సుజయ్ పాల్ గారికి కూడా వినతి పత్రం పంపినట్లు తెలిపారు.

ఈ అంశాన్ని ప్రజా ప్రయోజన వ్యాజ్యంగా (పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్) దాఖలు చేసేందుకు తాను సిద్ధమని, ఆర్టీసీ అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని కోర్టును కోరనున్నట్టు వివరించారు. మౌనంగా ఉన్న నాయకుల వల్ల వెనుకబడిన ప్రాంతాలు మరింత వెనుకబడిపోతున్నాయి..!

ప్రజల సంక్షేమం కోసం ఎన్నికయ్యే నాయకులు, వారి బాధలను పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరం అని శ్రీనివాసరెడ్డి గారు ఆవేదన వ్యక్తం చేశారు. బహుళ ప్రజలు ఆశించే మార్గంలో బస్సు సర్వీసులు తిరిగి ప్రారంభించకపోతే, ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి నెలకొంటుందని హెచ్చరించారు.

ప్రధాన అంశాలు:

"ప్రజల వాణికి స్పందించని నాయకులు, సర్వే సత్తా కోల్పోయిన వారే!"

"రవాణా సేవలు అనుసంధానానికి మూలస్తంభం – ప్రజల హక్కు తుంచరాదు!"

"ఇసుక మాఫియా బరువుతో వాగు వంతెన కుంగితే – ప్రజల బరువును ఎవరు భరిస్తారు?"

"నాయకుల మౌనం వెనుకబడిన ప్రాంతాల గుండెగుల్బు!"

"ప్రమాణ స్వీకారం చేసినవారు ప్రజల శ్రేయస్సు కోసం పని చేయకపోతే, న్యాయమే మార్గం!"

# ఇసుక మాఫియా విధ్వంసం – గోదావరి పరివాహక ప్రాంతాలను ఎడారిలా మారుస్తున్న సిండికేట్..!

**పచ్చని పంట పొలాలు నాశనం - వాహన ప్రమాదాల పెరుగుదల - పేద శ్రామికులపై దెబ్బ**

**సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకి, న్యాయ సంస్థలకు హై అలర్ట్**



**భద్రాచలం ప్రతినిధి నివాస్ న్యూస్ జూలై11**

తెలంగాణ రాష్ట్రంలోని వాజేడు, నూగూరు వెంకటాపురం, చర్ల మండలాల్లో అధికార అండతో ఇసుక మాఫియా సాగిస్తున్న నిరంకుశ తవ్వకాలు పచ్చని ప్రకృతి వనరులను నాశనం చేస్తున్నాయని సుప్రీంకోర్టు న్యాయవాది, బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకుడు పిట్టా శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

చట్టానికి విరుద్ధంగా భారీ యంత్రాలతో తవ్వకాలు – ప్రజల హక్కులపై మోసం..!

ప్రస్తుతం జెసిబి మెషిన్లు, భారీ యంత్రాలతో అనుమతులు లేకుండా సాగుతున్న ఇసుక తవ్వకాలు తెలంగాణ ప్రభుత్వ చట్టాలకు, షెడ్యూల్ 5 రాజ్యాంగ నిబంధనలకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయని పిట్టా శ్రీనివాసరెడ్డి వివరించారు.

చట్టం ప్రకారం, ఇసుక తవ్వకాలు కేవలం మానవ శక్తితో – శ్రామికులతో మాత్రమే జరగాలి.

దీనివల్ల పేద ప్రజలకు ఉపాధి లభించాలనే ఉద్దేశ్యంతో ఆ చట్టం రూపొందించబడింది. కానీ ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితుల్లో పేదలకు ఉపాధి కాక, ఉపద్రవం ఎదురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఓవర్ లోడ్ – అధిక వేగం – ప్రాణహానికి దారి

ఇసుక మాఫియా సిండికేట్‌లకు చెందిన వేలాది లారీలు ఓవర్‌లోడ్‌గా, అదుపు లేకుండా ప్రయాణిస్తూ రహదారులను ధ్వంసం చేస్తున్నాయి.

ఈ రోడ్డులపై గతంలో అనేక హిట్ అండ్ రన్ కేసులు, రాత్రివేళ అతి వేగంగా వస్తున్న లారీల వల్ల అమాయకులు, పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు జరుగుతున్నాయని పిట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు.

ఈ ప్రమాదాలకు బాధ్యులెవరు అన్నదానిపై స్పష్టత లేకపోవడం వల్ల బాధిత కుటుంబాలకు న్యాయం దక్కడం లేదు.

వరదల ముందే భూగర్భాన్ని దోచుకున్న మాఫియా – భవిష్యత్ తరాలకే ముప్పు..!

గోదావరిలో వరదలు వచ్చే అవకాశం ఉందని ముందుగానే అంచనా వేసిన ఇసుక మాఫియా, వంద అడుగుల లోతు వరకు తవ్వకాలు జరిపి, లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకను నిల్వ చేసుకున్నట్లు ఆరోపించారు. దీంతో రైతుల పంట పొలాలు, రహదారులు నాశనం కావడంతో పాటు బోర్లు ఎండిపోతూ భవిష్యత్‌లో నీటి కొరత తీవ్రంగా వేధించబోతోందని హెచ్చరించారు.

జాతీయ, రాష్ట్ర న్యాయ వ్యవస్థల దృష్టికి

ఈ పర్యావరణ విధ్వంసంపై పిట్టా శ్రీనివాసరెడ్డి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చైర్మన్ న్యాయమూర్తి ప్రకాశ్ శ్రీవాస్తవ్, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుజయ్ పాల్ లకు వినతి పత్రాలు పంపినట్లు తెలిపారు. పరిస్థితిని ప్రజా ప్రయోజన వ్యాజ్యంగా (పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్) పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రకృతికి పరిరక్షణ కావాలి – మానవత్వానికి నిలువు నీడ కావాలి

ఇసుక మాఫియాల చేతుల్లో నష్టపోతున్నది పర్యావరణం మాత్రమే కాదు – పేద ప్రజల ఉపాధి, రైతుల భవిష్యత్, నీటి వనరుల భద్రత అన్నీ ఆపదలో పడ్డాయని అన్నారు. జెసిబి మెషిన్ల ద్వారా తవ్వకాలు పూర్తిగా నిలిపివేసి, శ్రమికులతో మాత్రమే తవ్వకాలు జరగాలన్న చట్టాన్ని అమలు చేయాలని, గోదావరి పరివాహక ప్రాంతాలను భవిష్యత్ తరాలకు కాపాడాలని పిట్టా శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ప్రపంచ జనాభా దినోత్సవం - 2025 సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం. ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి ఉమా గౌరీ...






మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై, 11 నివాస్ న్యూస్ ప్రతినిధి:–ఈరోజు అంతాయిపల్లిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రపంచ జనాభా దినోత్సవం – 2025 సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి ఉమా గౌరీ హాజరై, సభను ప్రారంభించారు.

ప్రసంగంలో డా. ఉమా గౌరీ మాట్లాడుతూ

"జనాభా పెరుగుదల అంటే కేవలం గణాంకాలు కాదు, ఇది మన భవిష్యత్తు పట్ల ఉండవలసిన బాధ్యతను సూచిస్తుంది" అన్నారు. ఆమె అభిప్రాయపడుతూ, కుటుంబ నియంత్రణ మన సమాజ భద్రతకు, మాతా–శిశు ఆరోగ్యం మన భవిష్యత్ తరాల ఆరోగ్యానికి, గర్భనిరోధక సాధనాల వినియోగం వ్యక్తిగత నిర్ణయాధికారానికి ప్రతిరూపంగా నిలుస్తాయని వివరించారు. ఆమె మాట్లాడుతూ, పెరుగుతున్న జనాభా వనరులపై ఒత్తిడిని పెంచి ఆహారం, నీరు, ఆరోగ్యం, విద్య వంటి ప్రాథమిక అవసరాలపై ప్రభావం చూపుతోందని, దీని వలన నిరుద్యోగం, పేదరికం వంటి సమస్యలు తీవ్రమవుతున్నాయని అన్నారు. ఇలాంటి సందర్భాలలో ప్రతి ఒక్కరికీ సమర్థమైన ఆరోగ్య విద్య, ప్రణాళికబద్ధమైన కుటుంబ జీవితం మీద అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య శాఖలో విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులకి మెరిట్ సర్టిఫికెట్లు మెమెంటోలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు:

మల్కాజిగిరి / కీసర డివిజన్ ఉప జిల్లా వైద్యాధికారులు డా. శోభ డా. సత్యవతి

జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డా. చంద్రకళ, డా. గీత, డా. మల్లేశ్వరి, డా. కౌశిక్

సూపర్వైజర్లు ఎర్రగిన్నల విజయ్ కుమార్, లింగాల అక్షయ్ కుమార్, కమల్

జిల్లాలోని పిహెచ్‌సిలు యుపిహెచ్‌సిలు వైద్య అధికారులు, సిబ్బంది

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు.42%రిజర్వేషన్ ఆర్డినెన్స్ మార్గంలో మంత్రివర్గ నిర్ణయం చారిత్రాత్మకం



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. అదృష్టం కలిగించిన నియోజకవర్గ వాసులకు రుణపడి ఉంటా బీసీ వర్గాలు అవకాశాలను అందిపుచ్చుకోవాలి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి. ధన్యవాదాలు తెలిపిన మఖ్తల్ కాంగ్రెస్ నేతలు రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది ప్రస్తుతం రాష్ట్రంలో అమలులో ఉన్న పంచాయతీరాజ్ చట్టం 2018ను సవరించి ఆర్డినెన్స్ తేవడం ద్వారా ఈ రిజర్వేషన్లు వర్తింపచేస్తారు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కు కట్టుబడి తమ నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు అనుగుణంగా నిర్ణయం తీసుకున్న రాష్ట్రం ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర క్యాబినెట్ మంత్రివర్యులకు మరీ ముఖ్యంగా మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు నిర్వహించుకోవడం జరిగింది రాష్ట్ర ప్రజలు ఎంతో ఆత్రుతతో ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు కు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదముద్ర పలకడం, అదే సమయంలో తాను శాసనసభలో ఎమ్మెల్యేగా ఉండి బీసీ రిజర్వేషన్ కు మద్దతు తెలిపే అవకాశం కలగడం అదృష్టమని, ఇలాంటి అవకాశాన్ని తనకు కలిగించిన మక్తల్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా తాను రుణపడి ఉంటానని రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు. గత అసెంబ్లీ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి, అన్ని పార్టీలతో మంతనాలు జరిపి రిజర్వేషన్ బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు తెలిపేలా చొరవ చూపిన మంత్రులు, ఇతర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. విద్యా, ఉద్యోగరంగం తో పాటు రాజకీయంగా, ఇతర అన్ని అంశాల్లో బీసీ రిజర్వేషన్ అందుబాటులోకి వస్తే ఎంతో ఉన్నతి చెందుతారని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వంతో బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదముద్ర వేయించి ఫలాలను అందించేలా కృషి చేయాలని అన్ని పార్టీల నేతలను కోరారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల ప్రాథమిక స్థాయి విద్యా బలోపేతం కృషి చేయాలి

**ఉత్ప్రేరకంగా ఉద్దీపకం పుస్తకాలు**

**హెచ్‌ఎం వార్డెన్ సబ్జెక్ట్ టీచర్లు సమన్వయంతో**

**గిరిజన విద్యాభివృద్ధికి కృషి**

**మెనూ ప్రకారం భోజనం అందించాలి**





**నివాస్ న్యూస్ భద్రాచలం**

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థినీ విద్యార్థుల బేస్ లెవెల్ విద్యా బలోపేతం కావడానికి హెచ్‌ఎం వార్డెన్ సబ్జెక్ట్ టీచర్లు సమన్వయంతో ఉండి రూపొందించిన ఉద్దీపకం వర్క్ బుక్ జిపిఎస్ పిల్లలకే కాకుండా ప్రైమరీ లెవెల్ పిల్లలకు కూడా నేర్పించి వారి యొక్క విద్య బలోపేతం అయ్యేవిధంగా శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు బీఈడీ కళాశాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రధానోపాధ్యాయులతో గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల విద్యాభివృద్ధికి ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిపిఎస్ పాఠశాల విద్యార్థుల సామర్థ్యాలు మరియు వారిలో నైపుణ్యాలు పెంపొందించడానికి ఉద్దీపకం వర్క్ రూపొందించి చాలా వరకు ఫలితాలు సాధించామని,ఈసారి ప్రైమరీ లెవెల్ విద్యార్థులకు కూడా ఇంగ్లీషు గణితంలో వారి సామర్థ్యాలు మెరుగుపడేలా సంబంధిత ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.అలాగే పాఠశాలలకు సరఫరా చేసిన నోటుబుక్కులు టెక్స్ట్ బుక్కులు యూనిఫామ్ లు వెంటనే సరఫరా చేయాలని,నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం తాజా కూరగాయలతో వంట చేసి వేడిగా ఉన్నప్పుడే విద్యార్థులకు వడ్డించాలని అన్నారు.కూరగాయలు వారానికి ఒకసారి కాకుండా మూడు రోజులకు ఒకసారి కొనుగోలు చేసే విధంగా సంబంధిత హెచ్‌ఎంలు వార్డెన్లకు సూచనలు ఇవ్వాలని,హెచ్‌ఎం వార్డెన్ కోఆర్డినేషన్తో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. ప్రస్తుతం వర్షాకాలం సీజన్ నడుస్తున్నందున మూడు నెలలు పిల్లల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, గోదావరి వరదల వలన వాగులు వంకలు పొంగి పొర్లవచ్చుని,పిల్లలు ఎవరిని అటువైపు పోకుండా చూడాలని,పాఠశాలల్లో కరెంట్ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, పాఠశాల ఆవరణ మరియు డార్మెటరీ,వంటగది,డైనింగ్ హాల్ శుభ్రంగా ఉంచుకోవాలని,రాత్రిపూట పిల్లలు ఎవరిని బయటికి రాకుండా చూడాలని అన్నారు. ఈ సంవత్సరం ప్రతి ఇన్స్టిట్యూషన్ కి 8 రకాల వైద్య పరికరాలు ఉండే విధంగా మెడికల్ కిట్లు, సంబంధిత ఏఎన్ఎం లకు సరఫరా చేస్తున్నామని, మీ దగ్గరలో ఉన్న పిఎస్సి డాక్టర్లతో వారికి అవగాహన కల్పించి పిల్లలు అస్వస్థకు గురి అయితే వెంటనే వైద్య చికిత్సలు చేసే విధంగా చూడాలని అన్నారు. పిల్లలు మానసికంగా,శారీరకంగా మేధాశక్తి పెరిగే విధంగా ప్రతిరోజు జరిగే పీరియడ్ లతో పాటు ఎక్స్ట్రా పీరియడ్ గా క్విజ్, వ్యాసరచన పోటీలు, నాటికలు, ఏకపాత్రాభినయంలు, డ్రాయింగ్ పెయింటింగ్ వంటి అలాగే బాలికలకు కుట్లు అల్లికలు వంటి నేర్చుకునే విధంగా వారికి ప్రతిరోజు అవగాహన కల్పించాలని అన్నారు.ప్రతి పాఠశాలలో నెలకు రెండు సార్లు అయినా తప్పనిసరిగా కెరిర్ గైడెన్స్ పై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించాలని, ఈసారి పిల్లలందరూ అవగాహన కల్పించే ప్రతి అంశం నోట్ చేసుకునే విధంగా హెచ్‌ఎంలు వార్డెన్లు చూడాలని అన్నారు. దసరా సెలవుల తర్వాత పదవ తరగతి పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి హెచ్‌ఎం వార్డెన్ టీచర్లు నెలకొకసారి రివ్యూ చేసుకొని ప్రైమరీ స్కూల్లో డల్ గా ఉన్న విద్యార్థులను గమనించి వారిని విద్య పరంగా నిష్ణాతులు

అయ్యే విధంగా చూడాలని అన్నారు. ఏటీడీవోలు,హెచ్‌ఎంలు మీ పరిధిలోని పాఠశాలల్లో విజిట్ చేసినప్పుడు తప్పనిసరిగా ఉద్దీపకం వర్క్ బుక్ సక్రమంగా అమలవుతున్నది లేనిది గమనించాలని వాటి యొక్క ఫీడ్ బ్యాక్ తప్పనిసరిగా తనకు సమర్పించాలని అన్నారు. 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు హెచ్‌ఎం లకు పి ఓ ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారినిలు మణెమ్మ, విజయలక్ష్మి, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ వీరు నాయక్,ఏ సీఎం ఒలు రాములు,రమేష్,ఏటీడీవోలు అశోక్ కుమార్, చంద్రమోహన్,రాధమ్మ మరియు వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు, సీఆర్పీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.25వేల లంచంతో ఏసీబీకి పట్టుబడ్డ ఎస్ఐ వేణుగోపాల్




**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 11**

హైదరాబాద్: గచ్చిబౌలి మహిళా పోలీస్ స్టేషన్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎస్ఐ వేణుగోపాల్ ఓ వ్యక్తి నుంచి కుటుంబ కలహాల కేసుల నేపథ్యంలో లంచం డిమాండ్ చేశాడు. కాగా రూ. 25వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఆయనను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ మధ్య కాలంలోనే ప్రమోషన్లో భాగంగా ఎస్సైగా ఆయన బాధ్యతలు స్వీకరింతడి కొసమెరుపు

## తండ్రి, కొడుకును పాముకాటు



**మంచిర్యాల జిల్లా నివాస్ న్యూస్ జూలై 11**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో విషాదం చోటు చేసుకుంది. తండ్రి కొడుకులను పాముకాటు వేయగా ఈ ఘటనలో కొడుకు మృతి చెందాడు. గురువారం రాత్రి సుమారు ఒకటిన్నర ప్రాంతంలో బెల్లంపల్లి బస్తి మార్కెట్ ఏరియాకు చెందిన జనగాం ప్రవీణ్, అతని కుమారుడు వేదాంతను పాము కాటేసింది. దీంతో వేదాంత మృత్యువాత పడ్డాడు. తండ్రి ప్రవీణ్ కి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.


## రాజాసింగ్ రాజీనామా ఆమోదించిన బీజేపీ హైకమాండ్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 11**

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను ఆమోదించింది బీజేపీ హైకమాండ్. తెలంగాణ బీజేపీ అధ్యక్ష ఎన్నికలపై అసంతృప్తి వ్యక్తం చేయటం.. బహిరంగంగానే విమర్శలు చేశారు. ఆ క్రమంలోనే అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయటానికి సిద్ధం అయ్యారు. తెలంగాణ బీజేపీలోని పరిణామాలకు నిరసనగా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించి.. తన రాజీనామా లేఖను బీజేపీ హైకమాండ్ కు పంపించారు. వారం రోజుల తర్వాత.. రాజాసింగ్ రాజీనామాను ఆమోదించింది బీజేపీ హైకమాండ్. ఈ మేరకు 2025, జూలై 11వ తేదీన బీజేపీ జాతీయ కార్యదర్శి అరుణ్ సింగ్ అధికారికంగా ప్రకటించారు. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను ఆమోదించారు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్. ఈ మేరకు శుక్రవారం (జులై 11) లేఖను విడుదల చేసింది పార్టీ అధిష్టానం. గత కొంత కాలంగా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడున్న రాజాసింగ్.. ఇటీవలే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి రాజీనామా లేఖను సమర్పించారు. రాజాసింగ్ ఇచ్చిన లేఖను పార్టీ హైకమాండ్ కు పంపారు కిషన్ రెడ్డి. దీంతో పార్టీ హైకమాండ్ రాజీనామా లేఖను ఆమోదిస్తూ నిర్ణయం తీసుకుంది. గత కొంతకాలంగా రాష్ట్ర బీజేపీ అధిష్టానంపై సీరియస్ గా ఉన్న రాజాసింగ్.. పరోక్షంగా పార్టీనేతలపై సెటైరికల్ కామెంట్స్ చేస్తూ వస్తున్నారు. అయితే ఇటీవల స్టేట్ చీఫ్ పదవికి నామినేషన్ ను అడ్డుకున్నారని ఆరోపిస్తూ రాజీనామా చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్రరావు ఎన్నిక చేయడానికి వ్యతిరేకిస్తూ రాజాసింగ్ రాజీనామా చేశారు. పార్టీ సిద్ధాంతాలకు రాజాసింగ్ వ్యవహారం బాగాలేదన్న హైకమాండ్ ఆయన రాజీనామాను ఆమోదిస్తూ నిర్ణయం తీసుకుంది.

## కాకినాడలోని రంగరాయ వైద్య కళాశాల విద్యార్థినుల పట్ల లైంగిక వేదింపుల ఘటనలో నలుగురి సస్పెన్షన్.



**కాకినాడ నివాస్ న్యూస్ జూలై 11**

లైంగిక వేధింపులకు పాల్పడిన నలుగురు సస్పెన్షన్. సస్పెండైన ల్యాబ్ అటెండెంట్ కళ్యాణ్ చక్రవర్తితోపాటు ల్యాబ్ టెక్నీషియన్లు జిమ్మి, రాజు, గోపాలకృష్ణ, ప్రసాద్. నలుగురిపై కేసు నమోదు చేసిన పోలీసులు

## బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న సెలబ్రిటీలపై సజ్జనార్ ఆగ్రహం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 11**

బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న సెలబ్రిటీలపై సజ్జనార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. యువత బంగారు భవిష్యత్‌ను నాశనం చేస్తున్నారని సజ్జనార్ మండిపడ్డారు. బెట్టింగ్‌ను ప్రోత్సహించడం వల్లే యువత.. బంధుత్వాలను మరిచారన్నారు. చోరీలు, నేరాలు చేస్తూ తల్లిదండ్రులను చంపేస్తున్నారని సజ్జనార్ మండిపడ్డారు. బెట్టింగ్ భూతాన్ని ప్రచారం చేసిన మీరు ప్రధాన కారకులు కాదా? అని సజ్జనార్ నిలదీశారు.

## ఫ్యాన్సీ నెంబర్ కోసం 11లక్షలు పెట్టిన వ్యాపారి




**వరంగల్, నివాస్ న్యూస్ జూలై 11**

వరంగల్ కు చెందిన ఓ వ్యాపార వేత్త సంచలనం సృష్టించాడు. కారుకు నంబర్ ప్లేట్ పై తనకు నచ్చిన లక్కీ నెంబర్ ఉండాలని ఏకంగా రూ. 11, 09, 999 ఖర్చు చేశాడు. 9999 ఫ్యాన్సీ నెంబర్ కావాలని ఆన్‌లైన్ ద్వారా ఇంత భారీ మొత్తంలో చలానా చెల్లించడంతో ఒకింత వరంగల్ ఆర్టీఏ అధికారులు సైతం అవాక్కయ్యారు.లి ఆ వ్యాపారవేత్త చాలా రోజులుగా ప్రయత్నిస్తుండగా ఎట్టకేలకు ఈసారి భారీ మొత్తం వెచ్చించి నెంబర్ ను దక్కించుకున్నాడు.

## కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ జన్మదిన వేడుకలు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్



**వేములవాడ నివాస్ న్యూస్ జూలై 11**

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1540 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా రాపల్లి శ్రీధర్ అందించిన సహకారంతో కేక్ కట్ చేసి ట్రస్టు సభ్యులు బండి సంజయ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ లక్ష్మీగణపతి కాంప్లెక్స్, రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదానంతో పాటు కేకు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా రాపెల్లి శ్రీధర్ లావణ్య దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహాలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని

## వృద్ధురాలిని కన్న కొడుకులకు అప్పగించిన పోలీసులు



**మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్ జూలై 11**

మహబుబాబాద్ జిల్లా గూడూరు మండలం భూపతి పేటలో వృద్ధురాలు భద్రమ్మను కన్న కొడుకులు రైతు వేదిక వద్ద వదిలేసిన విషయం తెలిసిందే. గురువారం విషయం తెలుసుకున్న పోలీసులు స్థానిక ఎస్సై గిరిధర్ రెడ్డి ఆదేశాలతో భద్రమ్మ కన్న కొడుకులను హెచ్చరించారు. పోలీసుల కౌన్సిలింగ్ తో కన్నతల్లిని తీసుకెళ్లడానికి కొడుకులు ఒప్పుకున్నారు. మళ్లీ ఇలాంటి ఘటన పునరావృతం అయితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## టీటీడీ లో రేపు జరగనున్న సమీక్షకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తిరుమల చేరిక





**తిరుమల నివాస్ న్యూస్ జూలై 11**

రేపు ఉదయం 11 గంటలకు తిరుమలలో టీటీడీ చైర్మన్ మరియు ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్న దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమావేశానికి హాజరయ్యేందుకు నేడు తిరుమలకు చేరుకున్నారు. మంత్రి ఆనం ని తిరుమల లో స్వాగతం పలికిన వెంటనే, శ్రీకాళహస్తి వేద పండితులు వేదాశీర్వచనంతో ఆయనకు ఘనంగా అభినందనలు తెలిపారు. అనంతరం ఆలయ ఈవో బాపిరెడ్డి , మంత్రి ఆనం కి స్వామివారి తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాన్ని అందించారు. రేపు జరగనున్న సమీక్షా సమావేశంలో టీటీడీ పరిపాలన, అభివృద్ధి పనులు, భక్తుల సౌకర్యాల తీసుకోవాల్సిన జాగ్రత్త లు, పై సమగ్రంగా చర్చించనున్నారు. ఈ సమావేశంలో టీటీడీ చైర్మన్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వినయ్ చంద్, దేవదాయ శాఖ కమిషనర్ కే. రామచంద్ర మోహన్, మరియు టీటీడీ అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొననున్నారు.

## అక్రమ సంబంధానికి అడ్డొస్తున్నాడని తండ్రిని చంపిన కూతురు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 11**



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్ కేసర్ పోలీసు స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. వివాహేతర బంధానికి అడ్డొస్తున్నాడని కన్న తండ్రిని తల్లి, ప్రియుడితో కలిసి ఓ కుమార్తె హత్య చేసింది. తండ్రిని హత్య చేశాననే జాలి, భయం లేకుఒడా సెకండ్ షో సినిమాకు వెళ్లి వచ్చింది.ఆపై తల్లి ప్రియుడితో కలిసి మృతదేహాన్ని చెరువులో పడేసింది. మూడు రోజుల క్రితం జరిగిన ఈ హత్య కేసును పోలీసులు ఛేదించారు. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్ కవాడిగూడకు చెందిన వడ్లూరి లింగం (45) సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. ఇతని భార్య శారద జీహెచ్ఎంసీలో స్వీపర్. వీళ్ల కూతురు మనీషాకు వివాహమై ఇద్దరు పిల్లలున్నారు. ఈమె తన భర్త కంచర్ల రవేశ్?ను వదిలి మల్కాజిగిరికి చెందిన మహ్మద్ జావేద్(24)తో కలిసి మౌలాలీలో ఉంటోంది. ఇది తండ్రి లింగంకు నచ్చలేదు. అతను కల్లుకు బానిసకావడంతో రోజూ తాగి వచ్చేవాడు. కూతురు ఇంటికి వచ్చినప్పుడల్లా భార్య, బిడ్డలను వివాహేతర సంబంధం గురించి ప్రశ్నిస్తూ వేధించేవాడు. దీంతో తండ్రి తమకు అడ్డువస్తున్నాడని భావించిన కూతురు అతన్ని చంపాలని నిర్ణయించుకుంది. తల్లి, ప్రియుడికి విషయం చెప్పి ప్లాన్ వేసింది. - వెలుగులోకి సంచలన విషయాలు ఈనెల 5న కుమార్తె మనీషా తల్లికి నిద్ర మాత్రలు ఇచ్చింది. వాటిని కల్లులో కలిపిన భార్య శారదా భర్త లింగంకు ఇచ్చింది. కల్లు తాగిన అతను నిద్రలోకి వెళ్లాడు. అదే సమయంలో కుమార్తె. జావిద్ ఇంట్లోకి ప్రవేశించారు. ముగ్గురు కలిసి ముఖంపై దిండు పెట్టి ఊపిరి రాకుండా చేయడంతో చనిపోయాడు. ఆ తరువాత ముగ్గురు కలిసి సెకండ్ షో సినిమాకు వెళ్లి వచ్చి క్యాబ్ బుక్ చేసుకుని కారులో ఘట్ కేసర్ మండలం ఎదులాబాద్ చెరువుకు తీసుకొచ్చి అందులో పడేశారు. ఈనెల 7న పోలీసులు చెరువు మృతదేహం గుర్తించి గాంధీ ఆసుపత్రి కి తరలించారు. మృతుడి శరీరంపై గాయాలు ఉండడంతో హత్యగా భావించిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అక్రమ సంబంధానికి అడ్డు రావడంతో పాటు తల్లిని నిత్యం వేధింపులకు గురి చేస్తున్నాడనే కారణంగా తండ్రిని హత్య చేసినట్టు గుర్తించిన పోలీసులు మృతుడిని కుమార్తె మనీషా, ఆమె ప్రియుడు జావీద్, భార్య శారదాలను అరెస్టు చేశారు.

## అడ్డాకుల ప్లేట్లు తయారీ యూనిట్ ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క





**ములుగు నివాస్ న్యూస్ జూలై 11**

శుక్రవారం గోవిందరావు పేట మండలంలోని మొట్లగూడెం లో రాండ్స్టాడ్ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్, సయోధ్య హెూమ్ ఫర్ ఉమెన్ ఇన్ నీడ్ వారి సహకారంతో, సమ్మక్క సారలమ్మ అడవి ఆదివాసి సహకార సమాఖ్య అడ్డాకుల ప్లేట్ తయారీ యూనిట్ ను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభించారు. అంతకుముందు వన మహెూత్సవంలో భాగంగా మంత్రి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ డి ఓ రమేష్, ఎఫ్ ఆర్ ఓ అబ్దుల్ రహమాన్, రాండ్‌స్టాడ్ గ్లోబల్ సంస్థ ప్రతినిధులు అక్యూల్, స్వాప్న విట్టల్, సంయుక్త మిక్కిలినేని, షైల్ దాసికా, సి ఎస్ ఆర్ టిమ్ ప్రణథి పూర్ణ, సైలాజా, వంశీ కృష్ణ, వినయ్ వంగళ, స్మిత కదారి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 50 మందికి జైలు శిక్షలు, జరిమానాలు,24 మందికి జరిమానాలు.






**వేములవాడ నివాస్ న్యూస్ జూలై 11**

మద్యం సేవించి ర్యాష్ డ్రైవింగ్ చేసిన లారీ డ్రైవర్ కి 20 రోజుల జైలు శిక్ష,10,000 రూపాయల జరిమాన. వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్ ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా ఒక్కరికి 10,000/- రూపాయల జరిమాన,20 రోజుల జైలు శిక్ష,ఇద్దరికి 3000 రూపాయల జరిమాన 10 రోజుల జైలు శిక్ష,ముగ్గరికి 3000 రూపాయల జరిమాన,07 రోజుల జైలు శిక్ష,20 మందికి 5000 రూపాయల జరిమాన,రెండు రోజుల జైలు శిక్ష,13 మందికి 3000 రూపాయల జరిమాన,రెండు రోజుల జైలు శిక్ష,ఆరుగురికి 3000 రూపాయల జరిమాన, ఐదు రోజుల జైలు శిక్ష,నాలుగురికి 5000 రూపాయల జరిమాన, రెండు రోజుల జైలు,

ఒక్కరికి 3 రోజుల జైలు శిక్ష,19మందికి 3000 రూపాయల జరిమాన,05 గురికి 5000 రూపాయల జరిమానా విధిస్తు మేజిస్ట్రేట్ ప్రవీణ్ తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన

## దాడులు చేసిన వారికే బీజేపీ ఉన్నత పదవి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క





హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 11

రోహిత్ వేములకు బీజేపీ అధ్యక్ష పదవి ఇవ్వడానికి ఖండిస్తున్నాం విద్యార్థులు రోహిత్ వేముల ఆత్మహత్యలో కీలక పాత్ర పోషించిన రాంచందర్ రావుకి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి పదవి ఇవ్వడాన్ని ఖండిస్తున్నాం. విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతున్న వేముల రోహిత్ అనే దళిత యువకుడిని దేశ ద్రోహిగా చిత్రీకరించిన ఆనాటి ఏబీవీపీ లీడర్ సుశీల్ కుమార్, ఆనాటి ఎమ్మెల్సీ రాంచందర్ రావులకు కీలక పాత్రలు ఇవ్వడం దుర్మార్గం. దళితుల పైన దాడులు చేసినవారికి బీజేపీ ఉన్నత పదవులు, ప్రమోషన్లు ఇస్తుంది తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

## మాజీ ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావు ని మర్యాదపూర్వకంగా కలిసిన ములుగు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి జిల్లా నాయకులు





హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 11

రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి ములుగు జిల్లాలలో తాజా రాజకీయ పరిస్థితుల గురించి మరియు చుక్క రమేష్ ఆత్మహత్య గల కారణాల గూర్చి బడే నాగజ్యోతి హరీష్ రావు కి వివరించారు

## ఇది పాకిస్తాన్ పార్లమెంట్ లో ఒక పాకిస్తాన్ ఎంపీ మోడీ యొక్క గొప్పతనం గురించి చెపుతున్న ప్రసంగం



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 11

ఐక్య రాజ్య సమితి భద్రతా మండలి ఎన్నికల్లో 192 దేశాలకి గాను 184 ఓట్లు భారత దేశం కి వచ్చాయి అంటే భారత దేశం వెనుకాల మోడీ వెనుకాల ఎన్ని దేశాలు మద్దతు ఉన్నాయి అని తెలుసుకోండి..మనం కనీసం భారత దేశం నీ మోడీ దౌత్య విదేశాంగ విధానం అంత బాగా ఉన్నపుడు మోడీ నీ పాకిస్తాన్ డి కొట్ట గలమా..?ఇప్పటివరకు ఐక్య రాజ్య సమితి భద్రతా మండలి ఎన్నికలో ఎవ్వరికీ కూడా 160కి మించి రాలేదు కానీ ఇండియా మోడీ మూలం గా 192 దేశాలకి గాను 184 దేశాలు మద్దతు ఇచ్చి మరీ మోడీ వెనుక నిల్చాయి మన పాకిస్తాన్ మోడీ నీ ఏమైనా పికగలమా అంత బలమైన నేత గా ఉన్న మోడీ నీ "అని పాకిస్తాన్ ఎంపీ మాటలు...శత్రువు గుండెల లో కూడా దమ్ము ఎంటో చూపించిన మోడీ.

## ఎవరూ ఆధైర్య పడకండి: వైసిపి

నివాస్ న్యూస్ ప్రతినిధి

వెదురుకుప్పం: శ్రీరంగరాజపురం మండలం తయ్యూరు పంచాయతీ సర్పంచ్ మణి వరదమ్మ, ఆధ్వర్యంలో పెద్ద తయ్యురు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, యువకులు మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామిని కలిశారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి శుక్రవారం మాట్లాడుతూ ప్రజలు, యువకులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎవరు ఆ ధైర్యం పడకుండానే ప్రతి ఒక్కరికి కష్టాల్లో తాను అండగా ఉంటానని వారికి భరోసా కల్పించారు. ఇటీవల వైఎస్ఆర్సిపి పార్టీలు వివిధ హౌదాలో పదవులు పొందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి ని, గంగాధర నెల్లూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కృపా లక్ష్మి శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్సిపి ఆర్.టి.ఐ విభాగం కార్యదర్శి చిరంజీవులు, శ్రీ రంగరాజపురం మండలం వైఎస్ఆర్సిపి ఆర్.టి.ఐ విభాగం ప్రధాన కార్యదర్శి నరసింహులు, నాయకులు నారాయణస్వామి, నటరాజ్, చంగల్ రాయులు, వెంకటేష్, యువ నాయకులు సుధాకర్, సిద్దు, ప్రభు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## హానికర ప్లాస్టిక్‌పై పోరుకు శ్రీకారం



నివాస్ న్యూస్ ప్రతినిధి

నగరి :మునిసిపల్ పరిధిలో హానికర ప్లాస్టిక్‌పై పోరుకు మున్సిపల్ అధికారులు శుక్రవారం శ్రీకారం చుట్టగా పోలీసులు సహకారం అందించారు. నిషేధించడంలో భాగంగా డీఎస్పీ సయ్యద్ మొహమ్మద్ అజీజ్‌తో కలిసి మున్సిపల్ కమిషనర్ కేవి.కృష్ణారెడ్డి పలు దుకాణాల్లో ఆకస్మిక తనికీ నిర్వహించారు. తనిఖీలో హౌల్ సేల్ దుకాణాల్లో ఉంచిన సుమారు 100 కిలోల నిషేధిత సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకొని వారికి రూ.8000 జరిమానా విధించారు. స్వాధీనం చేసుకున్న ప్లాస్టిక్ వస్తువులను రోడ్డుపై వేసి అందరికీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, ప్లాస్టిక్ వాడకం వలన మానవ, మూగజీవుల ప్రాణాలకు హానికలుగుతుందన్నారు. అలాంటి ప్లాస్టిక్‌ను నిషేధించడం ముఖ్యమన్నారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ హానికర ప్లాస్టిక్ వాడకంపై నిషేదం ఉందన్నారు. నిబంధనలను ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై కఠినమైన చర్యలు తప్పవన్నారు. సమావేశానంతరం మున్సిపల్ సిబ్బందితో కలిసి టవర్ క్లాక్ కూడలి వరకు నిషేధిత ప్లాస్టిక్‌పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ విక్రమ్, రెవెన్యూ ఆఫీసర్ తారక రామ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పురుషోత్తం, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఇంద్రశేఖర్, మునిసిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బంది ర్యాలీ.




నివాస్ న్యూస్ ప్రతినిధి

సోమల:సదుం మండలం చెరుకువారి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య సిబ్బంది మండల కేంద్రం అయిన సదుం లో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భం గా వైద్యాధికారులు చరణ్, గాయత్రి మాట్లాడుతూ మహిళలు శారీరకంగా మరియు మానసికంగా స్థిరంగా (ఆరోగ్యంగా )ఉన్నప్పుడు మాత్రమే గర్భధారణ గురించి ఆలోచించాలని,ఆరోగ్య కర కాలంలో తల్లితండ్రులుగా మారడం కోసంప్రణాళికా బద్ధంగా కాన్పుకు ,కాన్పుకు మధ్య వ్యవధి పాటించాలి అనే నినాదంతో ప్రజలకు అవగాన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య పర్యవేక్షణ సిబ్బంది నీలకంఠ, జానకి, శిఖామణి, ఆరోగ్య కార్యకర్తలు హేమలత, సరస్వతి, సతాజ్ ,నాగరత్న, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ రషీద్,జానకి, శివాని దీప,మనీషా,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.సోమలలో ర్యాలీ.మండల కేంద్రమైన సోమలలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య అధికారులు జయసింహ, ప్రదీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ అమర్నాథ్ ఆసుపత్రి సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనకుంటే రైతు ఆత్మహత్యలే



నివాస్ న్యూస్ ప్రతినిధి

యడ్లపాడు : మండలంలోని స్పైసెస్ పార్క్‌లో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం పరిశీలించారు. చిలకలూరిపేట, యడ్లపాడు కొనుగోలు కేంద్రాలు తెరిచి 20 రోజులైనా ఇప్పటికీ 5 వేల క్వింటాళ్లు మాత్రమే కొన్నారని అన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలోనే రైతుల వద్ద 99 వేల క్వింటాళ్ల పొగాకు నిల్వ ఉందని, రోజుకు 300 క్వింటాళ్లు కొంటే మిగిలింది ఎప్పుడు కొంటారనే విషయమై రైతుల్లో ఆవేదన నెలకొందని చెప్పారు. యాప్‌లో నెల రోజుల క్రితం బుక్ చేసుకున్న రైతులకు కూడా ఇప్పటివరకు కొనుగోలు షెడ్యూల్ రాలేదన్నారు. కొనుగోళ్లలో జాప్యం, నిర్ణీత పరిమితికి మించి కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు అసంతృప్తిగా ఉన్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పందించాలని, అవసరమైతే కొనుగోలు కేంద్రాలను పెంచాలని, అందుబాటులో ఉన్న గోడౌన్లను ఉపయోగించుకొని రైతుల వద్ద ఉన్న నిల్వలను తక్షణమే కొనుగోలు చేయాలని కోరారు. సకాలంలో కూలీలు దొరకక పొగాకు పండుటాకుగా మారిందని, దీన్ని రూ.2 వేలకు కూడా బయట అడగడం లేదని, ఈ విషయంలోనూ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రూ.4 వేలకు కొనాలని, లేకుంటే రైతులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలన్నింటినీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, మార్క్‌ఫెడ్ ఇన్‌ఛార్జి ఎమ్‌డీ ఢిల్లీరావు దృష్టికి తీసుకెళ్తానని, అవసరమైతే సిఎంను కలిసి రైతుల సమస్యలను వివరిస్తానని చెప్పారు. చివరి ఆకు వరకు పొగాకును కొనుగోలు చేయాలనిఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు.

## బీజేపీలో దశాబ్దానికి పైగా కొనసాగిన ప్రస్థానం ముగిసినట్లేనా

హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 11



ఈహిందుత్వ బ్రాండ్ తో రాజకీయాల్లో సత్తా చాటుతున్న రాజసింగ్ బీజేపీ నుండి పూర్తిగా బయటపడినట్లేనా..!? పార్టీ రాష్ట్ర అధ్యక్ష్య పదవి ఆశించిన రాజాసింగ్... కనీసం అధ్యక్ష్య పదవికి నామినేషన్ కూడా వేయట్లేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ పార్టీ కి రాజీనామా చేశారు.. మీకో దండం మీ పార్టీకో దండం అంటూ మీడియా ముందు తీవ్ర వ్యాఖ్యలు కూడా చేశారు.. అయితే రాజసింగ్ గతంలో కూడా పలుమార్లు ఇలాగే చేసి ఉన్న నేపథ్యంలో సీరియస్ గా తీసుకోని రాష్ట్ర నేతలు..! రాజసింగ్ పై కాస్త గుర్రుగా ఉన్న కేంద్ర అధిష్టానం.. ఆయనను పంపించడమే మేలనే నిర్ణయానికి వచ్చినట్లు కనిపిస్తోంది... పార్టీ నుండి వైదొలుగుతూ రాజాసింగ్ ఇచ్చిన లేఖను జాతీయ అధ్యక్షుడి ఆదేశాలకు అనుగుణంగా ఆమోదిస్తున్నామని పేర్కొంటూ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ పేరుతో లేఖ ద్వారా రాజసింగ్ కు సమాచారం అందించారు. ప్రస్తుతం అమర్ నాథ్ యాత్ర పర్యటనలో ఉన్న రాజాసింగ్ తిరిగి నగరానికి చేరుకున్న తర్వాత తన భవిష్యత్ నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉంది... ఆయన ఇటీవల తన సన్నిహితులతో.. ఒక ప్రాంతీయ పార్టీ స్థాపించాలని యోచిస్తున్నట్లు చెప్పినట్లు తెలుస్తోంది..! ప్రస్తుతం ఆయన ఎమ్మెల్యేగా గోషామహల్ నియజక వర్గం నుండి ప్రతినిత్యం వహిస్తున్నారు... నగరంలో బీజేపీ కి ఉన్న ఏకైక ఎమ్మెల్యే ఆయన ఇపుడు ఆయన రాజీనామా చేయడం... పార్టీ ఆమోదించిన నేపథ్యంలో ఎమ్మెల్యే పదవిలో కొనసాగుతారా లేదా..? అనే విషయం తేలాల్సి ఉంది.. ఒకవేళ ఆయన ఎమ్మెల్యే పదవిని వదులుకొని పక్షంలో పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది అనే విషయం చూడాల్సి ఉంది.సొంతంగా పార్టీ స్థాపించినా.. లేదంటే వేరే పార్టీలో చేరినా కూడా ఆయన ఎమ్మెల్యే పదవిపై అనర్హత వేటు వేయాలని పార్టీ కోరే అవకాశాలు ఉన్నాయి.. నగరంలో ఏడాది లోపు జీహెచ్ఎంసీ ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో పాపులారిటీ ఉన్న హిందూత్వ నేత.. ఏకైక నగర ఎమ్మెల్యే.. పార్టీని వీడటం నగర బీజేపీలో తప్పనిసరిగా ప్రభావం చూపే అవకాశాలున్నాయి...! చూడాలి నగర్ బీజేపీలో రాజకీయం ఎలాంటి మలుపులు తీసుకుంటుందో..!

## తెలంగాణలో కొత్త రైల్వే లైన్లు.. ఈ మార్గాల్లోనే, తుది దశకు డీపీఆర్‌లు

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 11




తెలంగాణలో కొత్తగా రెండు రైల్వే లైన్లు అందుబాటులోకి రానున్నాయి. డోర్నకల్-గద్వాల, డోర్నకల్-మిర్యాలగూడ లైన్ల పనులకు సంబంధించిన డీపీఆర్‌లు తుదిదశకు చేరుకున్నాయి. ఆగస్టు నెలాఖరుకు డీపీఆర్‌లు రైల్వే బోర్డుకు చేరనున్నాయి. ఈ ప్రాజెక్టులు ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, నాగర్‌కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాలను కలుపుతాయి. ఈ లైన్లు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలను అందించి, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయని భావిస్తున్నారు.

డోర్నకల్ నియోజకవర్గ రైతుల భూములకు ఎసరు

డోర్నకల్ నియోజకవర్గ ప్రజలన్న..., రైతులన్న..., ప్రజా ప్రతినిధులన్న ముఖ్యంగా ఖమ్మం నేతలకు, రాష్ట్ర నేతలకు చులకనే... వాళ్లు ఈపార్టీ అధికారంలో ఉంటే వాళ్ళది అదే పార్టీ... వారి ప్రయోజనం కోసం... వాళ్ళ నియోజకవర్గ ప్రయోజనం కోసం ఎంతైనా తెగిస్తారు.. దివంగత మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళ రావు గారి నుండి ఖమ్మం నేతలు ఇది పునికి పుచ్చుకున్నారెమో అనిపించింది... అనిపిస్తుంది. భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలోని భద్రాచలం, పినపాక, ఇల్లందు అటవీ ప్రాంతాల నుండి మొదలుకొని డోర్నకల్ నియోజకవర్గంలో ప్రధానంగా డోర్నకల్ మండలంలోని వేలాది ఎకరాల పంట భూములు సీతరామ ప్రాజక్ట్ పేరుతో పాలేరుకు నీళ్లు తీసుకెళ్లే జల దోపిడీ చేసి డోర్నకల్ నియోజకవర్గ రైతుల భూములకు ముంచింది తెరాస ఉన్నప్పుడు ఈ నేతలే...365/ బి.కోదాడ నుండి కొరివి జాతీయ రహదారిలో అలైన్ మెంట్ లో సైతం డోర్నకల్, కురవి రైతులే మునిగారు. గ్రీన్ ఫీల్డ్ హైవేలో కురవి, డోర్నకల్ మండల రైతులే మునిగారు... వలిగొండ – భద్రాచలం హైవేలో కురవి, బయ్యారం, ఇల్లందు (మహబూబాబాద్ జిల్లా) రైతులే దెబ్బ తినబోతున్నారు. గతంలో శ్రీ వీరబద్ర ప్రాజెక్టు నిర్మాణం చేసి 2000 ఎకరాలు డోర్నకల్ మండలం, సీరోల్ మండల రైతులకు అన్యాయం చేయాలని చూస్తే ఒక జర్నలిస్ట్ గా, కాంగ్రెస్ పార్టీలోని నిజవాదిగా నేను వ్యతిరికించాను. ఆ ప్రాజెక్టు ఆగిపోయింది అనగానే, పెనం మీది రొట్టె పొయ్యిలో పడ్డట్టు ఖమ్మం జిల్లా అధికార పార్టీ నేతలు కసితో రగిలిపోయి ప్రస్తుతం మున్నేరు వరద నీరు పాలేరుకు తరలించే కుట్ర పన్నారు. దీనిలో గార్ల, డోర్నకల్ మండల రైతుల భూములే వారి టార్గెట్.

ఇప్పుడు రైల్వే మార్గం పేరుతో

డోర్నకల్ – గద్వాల, డోర్నకల్ –మిర్యాలగూడ రైల్వే లైన్ గతంలో పాపటపల్లి నుండి ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గం నుండి వెళ్లే విదంగా డీపీఆర్ తయారు చేస్తే, ప్రస్తుత రాష్ట్ర కాంగ్రెస్ ఖమ్మం జిల్లా మంత్రులు వారికి కేంద్రంలో ఉన్న డబ్బు, పరపతి పరిచయాలతో ఈ రైల్వే లైన్ అలైన్ మెంట్ మార్పులు చేసి డోర్నకల్ మండలం, కురవి మండలం నుండి ఈ రైల్వే లైన్ వెళ్లి మార్పులు చేపించి కొత్తగా మరో డీపీఆర్ తయారు చేసినట్లు అనుమానాలు ఉన్నాయి.

భూ సేకరణ ఎందుకు

అభివృద్ధికి అడ్డంకులు ఇక్కడ ప్రజలకు ఏమి లేదు కానీ ఉద్దేశపూర్వకంగా రహదారుల మార్పిడి, ఖమ్మం జిల్లా భూనిర్వాసితులకు, డోర్నకల్ నియోజకవర్గ, మహబూబాబాద్ జిల్లా నిర్వసితులకు నష్టపరిహారం పంపిణిలో ఎందుకు తేడా వివక్ష చూపిస్తున్నారు అనేది నా ప్రశ్న...?! ఎక్కడ లేనిది ఎక్కడ ప్రజలకు అన్యాయం చేస్తూ... అక్కడ ప్రజా మెప్పు కోసం మీ ప్రాకులాట ఎందుకు...? రాష్ట్రంలో అధికారంలో కీలక శాఖలూ అనుభవిస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా, ఉమ్మడి నల్గొండ జిల్లా మంత్రులు చేస్తున్నది దారి దోపిడీ, జల దోపిడీ కదా...? ఎంత జరుగుతున్న ఇక్కడ ఉన్న మహబూబాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎం ఎల్ సి.లు, రాజ్యసభ సభ్యులు, ఎంపీలు ఇతర ప్రజా ప్రతినిధులు, అధికార, ప్రతిపక్ష నాయకులు గుడ్డి గాడిదల పళ్లు తోముతున్నారా...? మహబూబాబాద్ జిల్లాలో ఇంత నాశనం జరుతుంటే ఇక్కడ ఉన్నత స్థాయి ప్రజా ప్రతినిధులు ఖమ్మం జిల్లా, నల్లగొండ జిల్లా అధికార మంత్రులకు వంగి, వంగి సలాంలు కొడుతూ... జై హుజూర్ అంటూ ఉంటే మిమ్ములను ఇక్కడ ప్రజలు ఏమి అనాలో మీరే చెప్పండి.

ప్రజా పోరాటం అవసరం

మహబూబాబాద్ జిల్లా గార్ల, బయ్యారం, డోర్నకల్, సీరోల్, కురవి మండలాల ప్రజలు ప్రజా పోరాటలు చేయాల్సి ఉంది.అధికారంలో ఉన్న నేతలు సాగిస్తున్న ఉద్దేశ్యపూర్వక మోసం, దోపిడీపైన, నిమ్మకు నీరోత్తినట్లు ఉన్న ఇక్కడ ఉన్నత స్థాయి ప్రజా ప్రతినిధుల వ్యవహారంపైన నిరసన తెలుపుతూ.ప్రజా పోరాటలు చేయాలి.

## నోరు అదుపులో పెట్టుకుంటే నీకే మేలు సునీల్ పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్


నివాస్ న్యూస్ ప్రతినిధి




చిత్తూరు (యాదమరి ): మామిడి రైతుల పట్ల మా ప్రభుత్వంకు ఉన్న భాధ్యత గురించి చర్చించేందుకు నేను సిద్దం, నువ్వు సిద్దమా అంటూ వైసీపి మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ కు పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు సవాల్ విసిరారు. శుక్రవారం పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు చిత్తూరులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైసీపి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన తర్వాత ఒక చిలక బంగారుపాలెంలో ఎవరింట్లోనో కూర్చుని చిలుక పలుకులు కలిగిందని ఎద్దేవ చేశారు. మురళీమోహన్ గురించి, మురళీమోహన్ వ్యక్తిత్వం గురించి, మురళీమోహన్ గురించి మాట్లాడే అర్హత లేని వ్యక్తి ఐనా మాజీ పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడారు అంటూ వ్యాఖ్యానించారు. నీవు ఒక్కసారి ఎమ్మెల్యే అయ్యావు జగన్మోహన్ రెడ్డి గురించి మాట్లాడకూడదా అని అంటున్నావు. మరి నువ్వు 27 సార్లు ఎమ్మెల్యే అయినవా నారా చంద్రబాబు నాయుడు గారి గురించి మాట్లాడేందుకు..? నేను మాట్లాడిన మాట అక్షర సత్యం, ప్రతి మాట జనం కోసం, ప్రతి మాట గుండెచప్పుడు అనేది తెలుసుకో సునీల్ నీకే మంచిది. మీ నాయకుడి కారు కింద ఒక దళితుడు పడి చనిపోయాడు. దాని గురించి నువ్వు మాట్లాడకూడదా.? నువ్వు దళితుడే కదా! దళితుల సమస్యల గురించి ఎప్పుడైనా మాట్లాడావా అని ప్రశ్నించారు. చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లో మామిడికాయ సమస్యలుంటే, నియోజకవర్గంలో వచ్చి 15 సంవత్సరాలుగా ఉన్న హవాని బద్దలు కొట్టాడని నా మీద మాట్లాడేందుకు వచ్చినప్పుడు మరి నువ్వు మాట్లాడకూడదా అంటూ ప్రశ్నించారు. అన్నిటికన్నా మించి మీరు గెలిచింది కూడా ఒకేసారి అనేది గుర్తుంచుకో సునీల్. పార్టీ సీటు ఇవ్వకపోతే చెయ్యి కోసుకుని ఏమనమ్మావో గుర్తు తెచ్చుకో. ఆత్మహత్యాయత్నం చేసి ఎలా బ్లాక్ మెయిల్ చేశావో నువ్వే చెప్పాలి" అని వ్యాఖ్యానించారు. నా అంకితభావం గురించి మాట్లాడేందుకు నీకు నయాపైసా అర్హత లేదన్నారు.

# సీఎం చంద్రబాబు తోనే విద్యావ్యవస్థ అభివృద్ధి : చెన్నంశెట్టి హరి నాయుడు

ఉండి: నివాస్ న్యూస్ ప్రతినిధి ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే విద్యావ్యవస్థ అభివృద్ధి చెందుతుందని టిడిపి సీనియర్ నాయకుడు, లయన్స్ క్లబ్ సభ్యుడు చెన్నం శెట్టి హరినాయుడు అన్నారు. గురువారం ఉండి గ్రామంలోని దివ్య జూనియర్ కాలేజ్ లో ఏర్పాటు చేసిన పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కె.రాంబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హరి నాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాసంవత్సరం ప్రారంభం కాగానే తల్లికి వందనం నిధులను తల్లులు ఖాతాలో జమ చేసిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు బ్యాగు, బుక్స్, షూస్, యూనిఫామ్ అందజేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వానికి దక్కుతోందని ఆయన అన్నారు ఇంతకుముందు ఎప్పుడు పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమ్మేళనాలు జరగలేదని ఇటువంటి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం ఎంతో గర్వకారణమని ఆయన అన్నారు. డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు నియోజకవర్గంలో ఎన్నో పాఠశాలలను ఈ సంవత్సర కాలంలో అభివృద్ధి చేశారని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ కలిగి వారి విద్యాభివృద్ధికి పాటుపడాలని పిల్లలకు మంచి విద్య అందించిన రోజున వారి భవిష్యత్తు బాగుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాంబాబు, కళాశాల డైరెక్టర్ కే దుర్గారావు




తదితరులు మాట్లాడారు. అనంతరం చెన్నం శెట్టి హరినాయుడుకు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు కే సత్యనారాయణ,జోసెఫ్ లను కళాశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు

# చెడు అలవాట్లు మరియు విద్యార్థులకు పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞ నిర్వహించిన ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్..




క్రోసూరు నివాస్ న్యూస్ ప్రతినిధి పల్నాడు జిల్లా క్రోసూరు మండలం నాగవరం గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ని ఏడు,ఎనిమిది, తొమ్మిదో తరగతుల విద్యార్థిని విద్యార్థులచే పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమం ను శుక్రవారం ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శాంసన్ మాట్లాడుతూ ఏడు, ఎనిమిది, తొమ్మిదో తరగతుల విద్యార్థులు సంతకాలు సేకరించుట ద్వారా ప్రజలకు పొగాకు వినియోగం వల్ల కలిగే హానికర ప్రభావాలపై అవగాహన కల్పించాలన్నారు. పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞ తల్లిదండ్రులకు ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ సంతకాల కార్యక్రమంలో ప్రత్యేక నోటుబుక్కు లేదా తరగతి నోట్ బుక్ చివరి పుట లను వాడాలన్నారు. ప్రజల నుండి ప్రతి సంతకం సేకరించేటప్పుడు విద్యార్థులు పొగాకు హానికరత గురించి వివరించాలని మరియు ప్రతిజ్ఞ కూడా వారికి చదివి వినిపించాలన్నారు. ప్రజలు సంతకాలలో పాల్గొనటం స్వచ్ఛందంగా ఉండాలన్నారు. ప్రజలను సంతకాలకు బలవంతం చేయరాదు అన్నారు. సిగరెట్లు, బీడీలు, హుక్కా పైపులు, గుట్కాలు, నసము పొడులు, ఖైని, స్మోక్ లెస్ టుబాకో లాంటి పలు రకాలైన పొగాకు ఉత్పత్తులు పలు ఆకర్షనీయ రూపాల్లో ప్రజలను వశపరచుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. విద్యార్థులు పొగాకులాంటి ఉత్పత్తులకు అలవాటు పడి తమ ఆరోగ్యాన్ని పాడు చేసుకొనకూడదన్నారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శివ పార్వతి పొగాకు వినియోగం వల్ల కలిగే దుష్పరిమాణాలు వచ్చే వ్యాధులను గూర్చి వివరించారు. పొగాకులో ఉండే నికోటిన్ ప్రభావం వల్ల ప్రాణాంతక పరిస్థితులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలోస్కూలు ప్రధానోపాధ్యాయులు ఎం డేనియల్, ఉపాధ్యాయులు,ఆశాకార్యకర్తలు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# పెరగనున్న గోదావరి వరద

కొవ్వూరు :నివాస్ న్యూస్ ప్రతినిధి గోదావరిలో వరద ఉధృతి వారం రోజుల నుంచి నిలకడగా కొనసాగుతుంది. మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలతో ఎగువ ప్రాంతంలోని లక్ష్మీ బ్యారేజీకి వరద నీరు పోటెత్తింది. దీంతో లక్ష్మీ బ్యారేజీ నుంచి 6 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు విడిచి పెడుతున్నారు. సీలేరు, శబరితోపాటు ఉప నదుల నుంచి వస్తున్న ప్రవాహం మరో రెండు లక్షల క్యూసెక్కులు ఉంటుందని గోదావరి హెడ్ వర్క్స్ ఇఇ జి.శ్రీనివాస్ తెలిపారు. మరో 24 గంటల వ్యవధిలో ధవలేశ్వరం ఆనకట్ట వద్దకు 8 లక్షల నుంచి గరిష్టంగా 10 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం గోదావరి నుంచి సరాసరి 2.40 లక్షల క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో వరద నీరు వస్తుంది. రానున్న రెండు రోజులు వరద క్రమంగా పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. గోదావరి వరద ఉధృతిని దృష్టిలో ఉంచుకుని అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం అయింది. గత ఏడాది జూలైలోనే మొదటి ప్రమాద హెచ్చరికగోదావరిలో గత ఏడాది జూలై 22వ తేదీన ధవలేశ్వరం ఆనకట్ట వద్ద వరద పది లక్షల క్యూసెక్కులు దాటడంతో మొదటి ప్రమాద హెచ్చరికను అధికారులు జారీ చేశారు. అప్పట్లో జులై 22 నుంచి ఆగస్టు రెండో తేదీ వరకు వరద ఉధృతి కొనసాగింది. 29వ తేదీన గరిష్టంగా 16,14,200 క్యూసెక్కుల వరద నీరు చేరింది. ఆ రోజు ధవళేశ్వరం ఆనకట్ట వద్ద నీటిమట్టం గరిష్టంగా 15.8 అడుగులకు చేరింది. ఈసారి పది రోజులు ముందుగానే వరద పరవళ్ళు తొక్కుతుంది. ఈ రానున్న రెండు రోజుల్లో క్యాచ్‌మెంట్ ఏరియాలో వర్షాలు కురిస్తే మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి వెళ్లే



అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.సముద్రంలోకి 2.65 లక్షల క్యూసెక్కులు విడుదలధవలేశ్వరం ఆనకట్ట నుంచి గురువారం సాయంత్రం 6 గంటలకు 2,65,105 క్యూసెక్కుల వరద నీటిని సముద్రంలోకి విడుదల చేశారు.

# సాధు ప్రసాద్ వరేణ్య స్వామీజీని సన్మానించిన బిజెపి నేతలు.


జగ్గంపేట నివాస్ న్యూస్ ప్రతినిధి జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం గండేపల్లి లోని పూజ్య గురువర్యులు సాధు ప్రసాద వరేణ్య స్వామీజీఆశ్రమాన్ని ఈరోజు గురు పౌర్ణమి సందర్భంగా జగ్గంపేట నియోజకవర్గ బిజెపి నేతలు సందర్శించి స్వామీజీని పూలమాలలతో సత్కరించి పూజించారు గురు పౌర్ణమి సందర్భముగా సమీపంలో ఉన్న ఆశ్రమాలను దర్శించి స్వామీజీలను పూజించాలని సంకల్పముతో మండల కేంద్రమైన గండేపల్లి లోని స్వామీజీ ఆశ్రమాన్ని దర్శించి స్వామీజీని పూజించారు. మానవాళికి మార్గదర్శనం చేసిన అపురూపమైనటువంటి వేదాలను ఉపనిషత్తులను పురాణాలను పంచమ వేదమైన మహాభారతాన్ని మోక్షప్రదాయకమైన భాగవత మహా పురాణాన్ని మానవజాతికి అందించిన మహనీయుడు జగద్గురువులు వేదవ్యాస భగవానుడు అవతరించిన పర్వదినం ఆషాడ పౌర్ణమి రోజున గురు పౌర్ణమి గా వేల సంవత్సరాలుగా వ్యాసభగవానుని జన్మదినాన్ని పర్వదినముగా జరుపుకుంటున్నామని బిజెపి నేతలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మట్టా మంగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీమతి కామినేని జయశ్రీ,ఏపీ బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ సత్తి వెంకటరెడ్డి, జగ్గంపేట అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ దాట్ల కృష్ణ వర్మ, కో కన్వీనర్ కోనా వెంకట సురేష్, రైల్వే బోర్డు మెంబర్ బత్తులవెంకన్న బాబు, నామాల సురేంద్ర తదితరులు పాల్గొన్నారు

# సినిమా సినిమాకీ లాంగ్ గ్యాప్.. రీజన్ చెప్పిన మృణాల్



మొదట బుల్లితెరపై సందడి చేసిన ఈ నార్త్ భామ తర్వాత మెల్లిగా సినిమాల్లోకి వచ్చి వెండితెరపై కనిపించింది. ఏదైనా దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలంటారు పెద్దలు. అలా కాకుండా అంతా అయిపోయాక ఎంత చక్కబెట్టాలన్నా మొత్తం శూన్యంలానే కనిపిస్తుంది. ఇప్పుడు హీరోయిన్ మృణాల్ ఠాకూర్ ది కూడా అదే సిట్యుయేషన్. మొదట బుల్లితెరపై సందడి చేసిన ఈ నార్త్ భామ తర్వాత మెల్లిగా సినిమాల్లోకి వచ్చి వెండితెరపై కనిపించింది. అయితే మృణాల్ తన సినీ జీవితాన్ని ముందుగా మొదలుపెట్టింది మరాఠీ సినిమాలతో. ఆ తర్వాత బాలీవుడ్ కు వెళ్లి అక్కడ పలు హిందీ సినిమాల్లో నటించింది. కానీ తన శ్రమకు తగ్గ ఫలితాన్ని మాత్రం మృణాల్ బాలీవుడ్ లో అందుకోలేక పోయింది. సరిగ్గా అదే టైమ్ లో మృణాల్ కు తెలుగులో సీతారామం సినిమాలో నటించే అవకాశం దక్కింది. సీతారామంలో దుల్కర్ సల్మాన్ సరసన సీత పాత్రలో నటించిన మృణాల్ ఒక్క సినిమాతోనే టాలీవుడ్ ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. తన నటనతో అందరినీ మెప్పించి వావ్ అనిపించింది. దానికి తగ్గట్టే ఆ సినిమా కూడా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. సీతారామం తర్వాత మృణాల్ కు తెలుగులో వరుస పెట్టి అవకాశాలు వచ్చాయి. దీంతో ఇక మృణాల్ మళ్లీ వేరే ఇండస్ట్రీ వైపు చూసింది లేదు. రెండో సినిమాగా నాని తో చేసిన హాయ్ నాన్న సినిమా కూడా సూపర్ హిట్ అయింది. అదే టైమ్ లో మృణాల్ కు కోలీవుడ్ నుంచి శివ కార్తికేయన్ కు జంటగా ఏ ఆర్ మురుగదాస్ దర్శకత్వంలో ఓ సినిమా ఛాన్స్ వచ్చింది. కారణాలేంటో తెలీదు కానీ మృణాల్ మాత్రం ఆ అవకాశాన్ని వద్దనుకుంది. . మిడ్ నైట్ 2.30కి షాక్ ఇచ్చిన పాకిస్థానీ! కోలీవుడ్ ఛాన్స్ వద్దనుకుని అదే టైమ్ లో మృణాల్ టాలీవుడ్ లో చేసిన ఫ్యామిలీ స్టార్ సినిమా డిజాస్టర్ అయింది. ఆ తర్వాత నుంచి ఇప్పటివరకు మృణాల్ కు కోలీవుడ్ నుంచి మరో ఆఫర్ వచ్చింది లేదు. గ్లామర్ విషయంలో ఎలాంటి కండిషన్స్ పెట్టకపోయినా అమ్మడికి సినిమా అవకాశాలు తగ్గాయనేది మాత్రం వాస్తవం. అయితే రీసెంట్ గా మృణాల్ ను ఎందుకు ఎక్కువ సినిమాలు చేయడం లేదని అడగ్గా, తను చేస్తున్న పాత్రలను ఆడియన్స్ ఆదరిస్తున్నారని అందుకే పాత్రల ఎంపికలో ఆచితూచి అడుగులేస్తున్నట్టు మృణాల్ తెలిపింది.

# మాళవిక ప్లేస్ కొట్టేసిన శృతి హాసన్..?



ప్రభాస్ రాజా సాబ్ సినిమా మీద చాలా ఆశలు పెట్టుకున్న అమ్మడు ఆ సినిమాతో తన రేంజ్ పెరుగుతుందనే ఆలోచనలో ఉంది. మలయాళ భామ మాళవిక మోహనన్ త్వరలో రాజా సాబ్ తో తెలుగు ఎంట్రీ ఇస్తుంది. ఐతే డైరెక్ట్ తెలుగు సినిమా చేయలేదు కానీ మాస్టర్ తో అమ్మడు తెలుగు ఆడియన్స్ ముందుకు వచ్చింది. తమిళ్ లో ఇప్పటికే ఆడియన్స్ ని అలరిస్తున్న మాళవిక తెలుగు ఆడియన్స్ మనసులు గెలుచుకోవాలని చూస్తుంది. ప్రభాస్ రాజా సాబ్ సినిమా మీద చాలా ఆశలు పెట్టుకున్న అమ్మడు ఆ సినిమాతో తన రేంజ్ పెరుగుతుందనే ఆలోచనలో ఉంది. ఇదిలాఉంటే లోకేష్ కనకరాజ్ తో మాస్టర్ సినిమా చేసిన మాళవిక ఆ టైం లోనే కూలీ సినిమా గురించి డిస్కషన్ వచ్చిందట. రజనీ కూతురిగా ముందు తననే అనుకున్నారని కాకపోతే ఆ ఛాన్స్ మిస్ అయ్యిందని అంటుంది మాళవిక. ప్రస్తుతం లోకేష్ కనకరాజ్ సూపర్ స్టార్ రజినీతో కూలీ సినిమా చేస్తున్నారు. ఆ సినిమాలో శృతి హాసన్ ఫిమేల్ లీడ్ గా నటుస్తుంది. రజిని కూతురిగా ఈ సినిమాలో శృతి హాసన్ కనిపిస్తుందని తెలుస్తుంది. ఐతే లోకేష్ ఈ పాత్ర కోసం ముందు మాళవికని అనుకున్నారని తెలుస్తుంది. ఐతే మరి ఆమెను ఎందుకు వద్దనుకున్నారో ఏమో కానీ మాళవిక ప్లేస్ లో శృతి హాసన్ వచ్చి చేరింది. ఐతే శృతి హాసన్ ఈమధ్యనే లోకేష్ కనకరాజ్ తో ఒక వీడియో సాంగ్ చేసింది. ఆ కాంబినేషన్ సెట్ అవ్వడం వల్ల ఈ ఛాన్స్ వచ్చి ఉండొచ్చని అంటున్నారు. ఈమధ్య శృతి హాసన్ తన దాకా వచ్చిన ఛాన్స్ లను వదిలేస్తుంది. అడివి శేష్ తో డెకాయిట్ సినిమా ముందు శృతి హాసన్ నే హీరోయిన్ గా ఫిక్స్ చేయగా మధ్యలో ఏమైందో ఏమో కానీ ఆమె ప్లేస్ లో మృణల్ ఠాకూర్ ని తీసుకున్నారు. లాస్ట్ ఇయర్ ప్రభాస్ తో సలార్ 1 సినిమా చేసిన అమ్మడు నెక్స్ట్ తెలుగు సినిమా ఏది ఓకే చేయలేదు. తమిళ్ లో కూడా శృతి హాసన్ కేవలం కూలీ ఒక్కటే చేస్తుంది. అక్కడ మాళవిక ప్లేస్ లో శృతి హాసన్ వస్తే.. ఇక్కడ శృతి ప్లేస్ లో మృణాల్ వచ్చింది. మరి శృతి కెరీర్ మీద అంత ఫోకస్ గా లేదన్న టాక్ ఎప్పటినుంచో వినిపిస్తుంది. అంతకుముందు ఏమో కానీ ఇప్పుడు కొత్త హీరోయిన్స్ చాలామంది ఆప్షన్స్ ఉన్నారు కాబట్టి ఆమెను లైట్ తీసుకునే ఛాన్స్ ఉంటుంది.

# సలీం కోసం అనార్ వెయిటింగ్

తాజాగా షామా షేర్ చేసిన ట్రెడిషనల్ శారీ లుక్ ఇంటర్నెట్ ని మరిగిస్తోంది. షామా శికందర్ పరిచయం అవసరం లేదు. వరస ఫోటోషూట్‌లతో అగ్గి రాజేస్తున్న ఈ బ్యూటీ బోల్డ్ / డస్కీ లుక్స్ తో హృదయాల్ని టచ్ చేస్తుంది. తాజాగా షామా షేర్ చేసిన ట్రెడిషనల్ శారీ లుక్ ఇంటర్నెట్ ని మరిగిస్తోంది. చీరలో షామా ముగ్ధ మనోహర రూపానికి యూత్ ఫిదా అయిపోతోంది. షామా ఈ కొత్త లుక్ లో సంథింగ్ స్పెషల్ గా కనిపిస్తోంది. దేవదాస్ కోసం ఎదురు చూస్తున్న పార్వతిలా.. సలీం కోసం వెయిటింగ్ లో ఉన్న అనార్ లాగా కనిపిస్తోందంటూ అభిమానులు కామెంట్ చేస్తున్నారు. సింపుల్ శారీకి డిజైనర్ బ్లౌజ్ కాంబినేషన్ పర్ఫెక్ట్ ఫిట్ గా కనిపిస్తోంది. చేతిలో కలువ రేకు బూరె బుగ్గను తాకుతుంటే యథాలాపంగా ఏదో ఆలోచిస్తూ కనిపించింది. షామా ట్రెడిషనల్ లుక్ కి బంగారు వర్ణం డిజైనర్ పరికిణీ, చెవులకు ఆ పొడవాటి జూకా అదనపు ఆకర్షణగా మారింది. ఈ లుక్ చూడగానే విరహంతో వీగిపోతున్న రాణిలా కనిపిస్తోందంటూ కొందరు అభిమానులు పొగిడేస్తున్నారు. యే మేరీ లైఫ్ హై ఫేమ్.. నటి షామా.. జేమ్స్ మిల్లిరోన్ తో రొమాంటిక్ డేట్ లో ఉన్న సంగతి తెలిసిందే. డేటింగ్ వ్యవహారం ఎలా ఉన్నా కానీ, షామా ఇప్పటికీ బాలీవుడ్ లో అవకాశాల కోసం వేటను ఆపలేదు. సౌత్ సినీపరిశ్రమలపైనా దృష్టి సారించిందని కథనాలొచ్చాయి.



నివాస్ న్యూస్

# దిశా పటానీ బిగ్ బ్లో..



షాకవ్వాలంతే ఇదిగో ఇక్కడ దిశా పటానీ లేటెస్ట్ ట్రెండీలుక్ తో కుర్రకారు హృదయాల్లో గిలిగింతలు పెడుతోంది. ట్రెడిషనల్ లెహంగా.. ఇంకేవైనా.. దుస్తులు ఏవి? అనేది ముఖ్యం కాదు. వాటిని ప్రదర్శిస్తున్నది ఎవరు? అనేదే ముఖ్యం. కొందరు డ్రెస్ తొడిగితే ఆ డ్రెస్ కే అందం వస్తుంది. ఇదే కేటగిరీకి చెందుతుంది దిశా పటానీ. ఇదిగో ఇక్కడ దిశా పటానీ లేటెస్ట్ ట్రెండీలుక్ తో కుర్రకారు హృదయాల్లో గిలిగింతలు పెడుతోంది. అంటూ ఎల్లే ఇండియా – ది ఎల్లే లిస్ట్ 2024 పేరుతో రిలీజ్ చేసిన ఈ స్పెషల్ ఫోటోషూట్ కుర్రకారు వాట్సాప్ లలో వైరల్ గా మారుతోందంటే దానిలో ఎంత ఎలివేషన్ కనిపిస్తోందో అర్థం చేసుకోవాలి. పటానీ ఎంపిక చేసుకున్న డిజైనర్ డ్రెస్ లో ఎంతో హాలి గా కనిపిస్తోంది. ముఖ్యంగా తన అందాలను ఎలివేట్ చేయడంలో ఈ డ్రెస్ అద్భుతంగా సెట్టయిందని చెప్పాలి కెరీర్ మ్యాటర్ కి వస్తే .. ఇటీవల కల్కి 2898 ఏడి చిత్రంలో కనిపించింది దిశా పటానీ. తదుపరి సీక్వెల్ లోను కనిపించనుంది. మరోవైపు వెల్ కం టు ది జంగిల్ లాంటి భారీ మల్టీస్టారర్ చిత్రంలోను దిశా నటిస్తోంది. ఇవేగాక, తన తదుపరి చిత్రాల గురించి అప్ డేట్ చెప్పాల్సి ఉంది.